నవతెలంగాణ
మహబూబ్‌నగర్
సోమవారం నవంబర్ 25. 2024 www.navatelangana.com

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో రైల్వే బ్రిడ్జి పక్కల రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బాలానగర్ రైల్వే స్టేషన్ లో శనివారం రాత్రి చోటుచేసుకున్నది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ టి.మల్లేశ్వర్ వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం గుర్తించారు మండల కేంద్రంలో ఇంటర్ సిటీ రైలు ఢీకొని రైల్వే స్టేషన్ బ్రిడ్జి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి (25) మృతి చెందాడు. మృతుడి కుడిచేతిపై సాయమ్మ అని పేరు ఉంది. మృతుడు ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన వ్యక్తిగా అనుమానిస్తున్నారు. స్టేషన్ మాస్టర్ నర్సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ టి. మల్లేశ్వర్ తెలిపారు. మృతుడి వివరాలు ఎవరికైనా తెలిస్తే..98480 90426 నెంబర్‌ను సంప్రదించాలని రైల్వే పోలీసులు తెలిపారు. శవాన్ని కాచిగూడ రైల్వే స్టేషన్ పంపినట్లు తెలిపారు.

క్రికెట్ గ్రౌండ్‌కు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలి

- ఎంపీఎల్ ఆర్గనైజర్ భాస్కర్



నవ తెలంగాణ- మిడ్జిల్

మండల కేంద్రంలో క్రికెట్ గ్రౌండ్‌కు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని ఎంపీఎల్ ఆర్గనైజర్ మామిడ మాడ భాస్కర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో గ్రౌండ్ ఏర్పాటుకు కృషిచేసిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి మిడ్జిల్ మాజీ ప్రజాప్రతిలకు గ్రామస్తులు తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్థానిక ఎన్నికల కోసం కాకుండా రెయిన్బో వెంచర్ల 10 శాతం గ్రామపంచాయతీ కింద భూమి కేటాయించాలని కోరారు. గత ఎన్నో రోజుల నుండి గ్రౌండ్ కోసం గ్రామ యువకులు ఎంతో శ్రమించారని తెలిపారు. రాజకీయాలకతీతంగా మండల కేంద్రంలో క్రీడాకారులకు గ్రౌండ్ స్థలాన్ని అభివృద్ధి చేయాలని కోరారు.

డిసెంబర్ 1న మాలల సింహగర్జన



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

వర్గీకరణ అంశంపై ముఖ్యమంత్రి పునరాలోచించాలని ప్రభుత్వానికి నిరసన తెలిపేందుకు డిసెంబర్ 1న మాలల సింహగర్జన నిర్వహిస్తున్నట్లు జాతీయ మాల ఐక్యవేదిక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధూమర్ల నిరంజన్ తెలిపారు. ఆదివారం టీఎన్జీవో భవనంలో విలేకరులతో మాట్లాడుతూ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరగబోయే మాలల సింహగర్జన కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క మాల మేధావులు విద్యార్థులు మహిళలు ఉద్యోగులు, సామాన్య ప్రజానీకాలు అందరూ కలిసికట్టుగా హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్రంలో ఉన్నటువంటి మాలల సంఖ్యను గత 30 ఏళ్లుగా తక్కువగా ఉన్నారని చిత్రీకరిస్తూ వారి సంఖ్యను తక్కువగా చూపిస్తూ మాదిగ దండోరా నేతలు అబద్ధపు ప్రచారాలు కొనసాగిస్తున్నారని ఆరోపించారు ఇప్పటికే తెలంగాణలో 30 లక్షల దాకా అంతకు పైచిలుకు మాలల జనాభా ఉందని ఆయన చెప్పారు ఆర్టికల్ 342 ప్రకారం ఒక కులంలో వర్గీకరణను చేపట్టే హక్కు కేవలం రాజ్యాంగబద్ధంగా పార్లమెంటరీ వ్యవస్థకు మాత్రమే ఉందని అది కోర్టులకు లేదని ఆయన చెప్పారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించినటువంటి కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బండి రమాకాంత్ తో ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ ఇతర నాయకులతో కలిసి విడుదల చేశారు ఈ కార్యక్రమంలో జాతీయ మాలల ఐక్యవేదిక ఉద్యోగుల సంఘం నాయకులు ఆంజనేయులు సలహాదారులు కృష్ణయ్య అందాల శ్రీనివాసులు న్యాయ సలహాదారుడు తగిలి కృష్ణ కార్యవర్గ సభ్యులు చంద్రకాంత్ వెంకటయ్య రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న సహకార సంఘం కార్యాలయం

- భవనం పూర్తి కావడానికి ఎనిమిది సంవత్సరాలు
- బ్యాంకు పెద్దది. సిబ్బంది ముగ్గురే.
- రైతుల 20 మంది ఖాతాదారులు.



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో రైతుల కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన కార్యాలయం దుకాణాల సముదాయం కోసం గత ఎనిమిది సంవత్సరాల కిందట అప్పటి ఎమ్మెల్యే మాజీ మంత్రి లక్ష్మారెడ్డి స్థాపన చేశారు. భవన నిర్మాణం కోసం మాజీ ఎమ్మెల్యే 10 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేశారు. అప్పటినుండి ఇప్పటివరకు ముగ్గురు చైర్మన్లు మారారు. అన్ని అంగులతో దాదాపు 70 లక్షల రూపాయల వ్యయంతో చైర్మన్ సాంబర్. మీటింగ్ హాల్. బ్యాంకు లాకర్. సపరేట్ క్యాష్ కౌంటర్ ఏర్పాటుతో పూర్తి అయింది ఈనెల చివరి వరకు ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి చెరువుతో అన్ని హంగులతో బ్యాంకు పనులు పూర్తయ్యాయి. పాత బ్యాంకు కార్యాలయాన్ని కూలగొట్టి రైతుల వాహనాలు నిలిపేందుకు ఖాళీ స్థలం ఏర్పాటు చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సమయం రాగానే ప్రారంభం మొదలవుతుందని తెలిసింది. షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా బ్యాంకుకు సగం డబ్బు వస్తుంది కిరాయిలు రైతులు తెలిపారు.

కరాటే పోటీలో విద్యార్థుల ప్రతిభ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జడ్చర్ల పట్టణంలో ఆదివారం నిర్వహించిన నేషనల్ ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్ షిప్‌లో జిల్లా కేంద్రానికి చెందిన విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించినట్లు జీకే మాస్టర్ షోటోకాన్ కరాటే డూ ఇండియా సీనియర్ కరాటే మాస్టర్ నవీన్ కుమార్ తెలిపారు. ఆయావిభాగాల్లో జాహ్నవి,లోకేష్, అక్షయని,సంయుక్త బంగారు పతకాలు, ఆద్య, రితిక, లోహితాస్య కౌశిక్, హర్ష రజత పతకాలు పొందినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను జీకే షోటోకాన్ ఫౌండర్ చీఫ్ జి. కృష్ణయ్య అభినందించారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్లు ఇలియాస్ బిన్ సిద్ధిఖీ, శివకుమార్, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

25 నుంచి27 వరకు రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలు

నవతెలంగాణ -జడ్చర్ల


రేపటి నుండి 68 వ ఎస్‌జీఎఫ్‌యూ -19 ఫుట్బాల్ పోటీలు 25 నుండి 27 వరకు రాష్ట్ర స్థాయి ఫుటాబాల్ పోటీలకు ముస్తాబైంది. జడ్చర్ల క్రీడా మైదానాలు. రాష్ట్రం నలుమూలల 10 ఉమ్మడి జిల్లాల నుంచి బాలబాలికల జట్లు పాల్గొననున్నాయని నిర్వాహకులు తెలిపారు. రేపు జడ్చర్ల మినీ స్టేడియం లో క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి,ఎస్‌ఏటీజీ చైర్మెన్ శివసేన రెడ్డి జిల్లా స్థాయి అధికారులు పాల్గొననున్నారని తెలిపారు. బాయ్స్‌కు మినీస్టేడియంలో గర్ల్స్‌కు,జడ్పీహెఎస్ బాయ్స్ బాదేపల్లి పాఠశాలలో క్రీడలు జరగనున్నాయన్నారు. శ్రీ వైష్ణవి జూనియర్ కాలేజీ , చైతన్య జూనియర్ కాలేజీ లలో క్రీడాకారులకు బసను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.



రిజర్వాయర్లలో నిండుతున్న పూడిక

పాలమూరు వరప్రదాయని అయిన జూరాల,శ్రీశైలం రిజర్వాయర్లలో పూడిక పేరుక పోయి గరిష్ట నీటిమట్టాలు తగ్గిపోతున్నాయి.వేసవిలో నీటి మట్టాలు తగ్గినప్పుడు పూడికను తీసేందుకు పాలకులు ప్రయత్నాలు చేయడం లేదు.నీటి సామర్థ్యాలు తగ్గి కొద్ది రోజుల్లోనే పాలమూరు ఏడారిగా మారే స్థితికి చేరుకునే అవకాశాలు ఉన్నాయని ప్రజలు తెలిపారు. ఉమ్మడి జిల్లాతో పాటు రంగారెడ్డి ,నల్లగొండ, వికారాబాద్ జిల్లాకు సాగు నీటితో పాటు హైదరాబాద్ నగరానికి తాగునీటిని అందించే ఈ రిజార్వాయర్లలో పేరుక పోయిన పూడికను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తొలగించాలని మేధావులు జిల్లా వాసులు కోరారు.

- సామర్థ్యం తగ్గి ఏడారిగా మారనున్న సాగు భూములు
- కృష్ణా బేసిన్‌లో అడవులను నరికి వేయడం వల్లనే విపత్తు
- దయనీయంగా మారిన శ్రీశైలం, జూరాల పరిస్థితి



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాతీయప్రతినిధి

ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో ఆప్రోచ్‌కెనాల్‌లను ఏర్పాటు చేయడం,అడవులను నరికివేయడంతో రిజర్వాయర్ల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. అధిక వర్షాల సమయంలో భూమి వికోశీకరణ జరగకుండా అడ్డుకునే చెట్లు గుట్టలు నది సమీప ప్రాంతాలో లేకుండా తొలగించేస్తున్నారు. కేంద్ర జలవనరుల సంఘం ఇచ్చిన నివేదిక ప్రకారం అధికంగా పూడిక పేరుక పోయిన రిజర్వాయర్లలో శ్రీశైలం ప్రథమ స్థానంలో ఉందని చేప్పారు.



దీంతో పాటు జూరాలలో సైతం మట్టి చేరి నీటి సామర్థ్యం తగ్గిందని నివేదికలు చెబుతున్నాయి. 1960లో శ్రీశైలం జలాశయ నిర్మాణం పనులు మొదలు పెట్టి 1976లో పూర్తి చేసినప్పడు నీటి నిల్వ చేయడం ప్రారంబించారు. ప్రారంభంలో నీటి నిల్వ సామర్థ్యం 308.06 టీఎంసీలకు గాను, మనం 253.05 టీఎంసీలను వినియోగించుకోవచ్చని రికార్డులు చెబుతున్నాయి. నదీ పరివాహక ప్రాంతాలలో కురిసిసన భారీ వర్షాలకు మట్టి పేరుక పోయి 102.11 టీఎంసీల నీరు తగ్గేవిధంగా మట్టి చేరిందని నిపుణులు చెబుతున్నారు. ఉమ్మడి జిల్లా వనపర్తి, గద్వాలకు సాగునీరు అందించే జూరాల సామర్థ్యం మొదట 17.84 టీఎంసీలు ఉండేది. ప్రాజెక్టు నిర్మాణం వల్ల కర్నాటక ప్రాంతంలో ముంపు గ్రామాలు భూములపై ఏకాభిప్రాయం కుదురకపోవడంతో ప్రాజెక్టు డిజైన్‌ను 11.84 టీఎంసీలకు కుదించారు. ఇప్పుడు పూడిక వల్ల 1045 అడుగుల వద్ద 9657 టీఎంసీల నీటిని మాత్రమే నిల్వ చేసుకోగలుతున్నాం.

రిజర్వాయర్లపై ఆధారపడి జిల్లా సాగు..

ఉమ్మడి పాలమూరు జిల్లా కరువు కాటకాలను అధిగమించి ఇపుడిప్పుడే పంటల సాగుతో రైతులు ఆనందంగా జీవనం సాగిస్తున్నారు. శ్రీశైలం రిజర్వాయరు ఆధారంగా కల్వకుర్తి ఎత్తిపోతల పథకం నిర్మాణం చేశారు. దీని నుంచి ఇప్పటికే 2.50 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతొంది. ఇంకా ప్రాజెక్టు పూర్తి అయితే చివరి ఆయకట్టు నీరు వస్తుందని ఆశాగా ఎదురు చూస్తున్నారు. కానీ 4 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతోంది.ఎల్లూరు దగ్గర మిషన్‌భగీరథ ప్రాజెక్టును ఏర్పాటు చేశారు. దీని ద్వారా గద్వాల మినహా మిగితా నాలుగు జిల్లాలకు తాగునీరు అందుతోంది.రూ.50 వేల కోట్లతో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును సైతం ఈరిజర్వాయర్ ఆధారంగానే చేపడుతున్నారు.చిన్నంబావి, రామన్‌పాడు, వీపనగండ్ల, పెంట్లవెల్లి కొల్లాపూర్ ప్రాంతాలలో 30కి పైగా చిన్న లిఫ్టులున్నాయి. ప్రతి ఏటా నీటి సామర్థ్యం ఇలాతగ్గితే బావితరాలకు సాగు నీరు అందడం కష్టమేనన్న సందేహాలు వస్తున్నాయి. ఆధునిక సంకేతిక నైపుణ్యంతో పూడిక తీత పనులు చేపట్టాలని కోరుతున్నారు.ప్రాజెక్టుల నుంచి మట్టిని బయటకు తీయడానికి రివర్స్ స్లూయజ్‌ల నుంచి వరద నీటితో పాటు మట్టిని సైతం బయకు పంపే అవకాశాలున్నాయి. ఈ అవకాశం శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం చేసే సమయంలోనే ఏర్పాటు చేశారు.. కాని జూరాలకు ఈ ఏర్పాట్లు చేయలేదు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పూడికు తొలగించి ఆయకట్టును ఆదుకోవాలని ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు..

మట్టిని తొలగించాలి



జూరాల ప్రాజెక్టు సామర్థ్యం ప్రతిఏటా తగ్గిపోతుంది. రిజర్వాయర్‌లో మట్టి పేరుక పోతున్నది. ఆధునిక సాంకేతిక పరి జ్ఞానంతో మట్టిని తొలగించకపోతే మరింత సామర్థ్యం తగ్గి సాగు తాగునీటి ఇబ్బందులు తప్పవు. ఈ ప్రాజెక్టు మీద ఆధార పడి రెండు జిల్లాల ప్రజలు జీవిస్తున్నారు. తాగు సాగు నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి.

పుట్టా ఆంజనేయులు,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, వనపర్తి

30న ప్రజా విజయోత్సవ సభ

- 28 నుంచి 30 వరకు రైతు సదస్సులు
- రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అవుతున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాలు జరుపుకుంటున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.ఇందులో భాగంగా లో భాగంగా ఈ నెల 28 నుండి 30 వరకు మహబూబ్ నగర్ లో పెద్ద ఎత్తున రైతు సదస్సు నిర్వహిస్తున్నట్లు మంత్రి అన్నారు.ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రజా విజయోత్సవ సభ,రైతు సదస్సు నిర్వహణ పై శాసన సభ్యులు,ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆలోచనలకు అనుగుణంగా పాలన చేస్తున్న ప్రజా ప్రభుత్వం,సంవత్సరం కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు తెలిపేందుకు ఈ నెల 30న ప్రజా విజయోత్సవ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పాల్గొంటారని అన్నారు.రాష్ట్ర మంత్రులు,శాసన సభ్యులు,ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని అన్నారు.ఈ నెల 28 నుంచి 30 వరకు ప్రజా పాలన విజయోత్సవాల లో భాగంగా మహబూబ్ నగర్ భూత్పూర్ మండలం అమిస్తా పూర్ లో నిర్వహించే రైతు సదస్సులో ప్రజా ప్రతినిధులు,అధికారులు, ప్రజలను భాగస్వామ్యులు చేస్తూ గొప్పగా,ఘనంగా నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. మహిళల్ని కూడా భాగస్వామ్యులు చేయాలన్నారు. ఈ రైతుసదస్సులలో వ్యవసాయ శాఖ అనుబంధ శాఖలకు సంబంధించి 150 స్టాల్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ స్టాల్ లలో వ్యవసాయ రంగం లో వస్తున్న మార్పులు ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానం,నూతన పద్ధతులు,ఆధునాతన సాంకేతిక పనిముట్లు,వంగడాలు,విత్తనాలు సంబంధించి రైతులకు అవగాహన కలిగించనున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాల నుండి పరిపాలన లో ప్రజా ప్రతినిధులు,అధికారులు భయం,భయం గా బ్రతికారని తెలిపారు., సెక్రటేరియట్ కు,ప్రగతి భవన్ కు కూడా ప్రవేశం లేదని,ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని,స్వేచ్ఛ వాతావరణం,ఎక్కడైనా వెళ్లే ఉందని అన్నారు.సంవత్సరం కాలం లో రైతులు,మహిళలు, యువత కు సంబంధించిన ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో మహబూబ్‌నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి,వనపర్తి శాసన సభ్యులు మేఘా రెడ్డి,డీసీసీబీ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రాష్ట్ర మైనార్టీ ఆర్థిక సంస్థ చైర్మన్ ఒబే దుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత ,జిల్లా అధికారులు పాల్గొన్నారు

సర్వేలో నమోదు వివరాల కోసం

అధికారులను సంప్రదించాలి

మహబూబ్‌నగర్ : జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో వివరాలు నమోదు చేసుకొనని కుటుంబాలు ఉంటే వారి మండల పరిధిలోని ఎంపీడీఓలు, పట్టణంలో మున్సిపల్ కమిషనర్ లను సంప్రదించి తమ కుటుంబ వివరాలు వద్ద నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 99.8 శాతం పూర్తి అయిందని కలెక్టర్ తెలిపారు. ఇంకా సర్వేలో తమ వివరాలు నమోదు చేసుకొనని కుటుంబాలు ఎంపీడీఓలను సంప్రదించాలని తెలిపారు.అడ్డాకుల-ఎంపీడీఓ (ఫోన్ నెంబర్ : 8008901092), బాలానగర్ -ఎంపీడీఓ (ఫోన్ నెంబర్ :8008901006),భూత్పూర్-ఎంపీడీఓ (ఫోన్‌నెంబర్ : 8008901007), సీ.సీ.కుంట- ఎంపీడీఓ (ఫోన్ నెంబర్ : 8008901051), దేవరకద్ర- ఎంపీడీఓ (ఫోన్ నెంబర్ : 8008901053), హన్వాడ ఎంపీడీఓ (ఫోన్ నెంబర్ : 8008901009), జడ్చర్ల -ఎంపీడీఓ ఎం.పి.డి.ఓ (ఫోన్ నెంబర్ : 8008901011), కోయిల్ కొండ -ఎంపీడీఓ (ఫోన్ నెంబర్ : 8008901014), మహబూబ్ నగర్ ఎంపీడీఓ (ఫోన్ నెంబర్ :8008901021),మిడ్జిల్-ఎంపీడీఓ(ఫోన్‌నెంబర్:800890 1022), నవాబుపేట-ఎంపీడీఓ (ఫోన్ నెంబర్ : 8008901023), మూసాపేట్ -ఎంపీడీఓ (ఫోన్‌నెంబర్ :9491377825), గండీడ్ -ఎంపీడీఓ (ఫోన్ నెంబర్:9949995465),రాజాపూర్-ఎంపీడీఓ(ఫోన్‌నెంబర్: 9912195696).అదేవిధంగా మున్సిపాలిటిలలోమహబూబ్ నగర్ మున్సిపల్ కమిషనర్ (ఫోన్‌నెంబర్:7331184222), జడ్చర్ల మున్సిపల్ కమీషనర్ (ఫోన్ నెంబర్ :7337351867), భూత్పూర్ మున్సిపల్ కమీషనర్ (ఫోన్ నెంబర్ : 8121721965)లను సంప్రదించాలని కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

భూమిని మాయం చేశారని హైకోర్టుకు వెళ్లిన బాధితుడు



నవాబ్‌పేట: నవాబ్ పేట మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి ఎంత బాలయ్యకు కామారం గ్రామ శివారులో 26 సర్వే నంబర్ 1:30 ఎకరా ముప్పై గుంటల భూమిని సంబంధించిన రెవెన్యూ అధికారులు మాయం చేశారని హైకోర్టుకు వెళ్లిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయ వాది గోపాల్ యాదవ్ మాట్లాడుతూ ఎం బాలయ్య నిరుపేద కుటుంబం కావడంతో అమాయకత్వం చూసి అతని పొలాన్ని 2018-2019 సంవత్సరం లో అప్పటి తహసీల్దార్ బాలయ్య పేరు తొలగించి వేరే వ్యక్తి పేరును నమోదు చేసి రికార్డు తారుమారు చేసారు,భూమి రికార్డు మార్పిడికి సంబంధించిన విషయం అతనికి ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా మార్పు జరిగింది. అపుడు తహసీల్దార్ గిర్దావారు అవినీతికి పాల్పడినట్లు తెలిసింది. పట్టాదారు పాసు పుస్తకం చట్టం 1971,ఆర్‌ఓఆర్ చట్టం1989 లాంటి చట్టాలను అప్పుడు వున్న తహసీల్దార్, గిర్దవారులు పట్టించుకోలేదన్నారు. చట్టాలు, నియమ నిబంధనలు అమలు చేయలేదని, సామాన్య ప్రజల భూములు కాపాడాల్సిన బాధ్యత తహశీల్దార్ కస్టుడిన్ ఆఫ్ ల్యాండ్ రికార్డు తహశీల్దార్ దే భాధ్యత అని అన్నారు.ఎం బాలయ్య తన భూమి సమస్య గురించి తహశీల్దార్ ఆర్డీవో కలెక్టర్ లకు చాలా సార్లు కలిశారు కానీ న్యాయం జరగలేకనే తనను కలిసి గోడును చెప్పారు అని న్యాయవాది గోపాల్ యాదవ్ తెలిపారు బాలయ్య పేదరికంలో ఉన్నానని ఫీజు చెల్లించలేని ధీన స్థితిలో ఉన్నానని చెప్పడంతో తానే కోర్టు ఫీజు చెల్లించి హైకోర్టు లో రిట్ పిటిషన్ దాఖలు చేశానని పేర్కొన్నారు నేటి వరకు బాలయ్య భూమికి సంబంధించిన కోర్టు ఫీజు తానే చెల్లించి కేసు కొనసా గించానని తెలిపారు.ధరణి పోర్టల్ ఆన్లైన్లో కూడా అప్లయి చేశా కాని 2024 లో ఆర్డీవో రిజెక్ట్ చేశారు.అపుడు హైకోర్టు తనతో పాటు న్యాయవాది కీర్తి రెడ్డిలను బాలయ్యకు న్యాయం చేయాలని రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ కలెక్టర్ ఆర్డీవో తహశీల్దార్‌లను రెస్పాండెంట్ చేస్తూ హైకోర్టులో రిట్ పిటిషన్ 29795/2024 కేసు ఫైల్ చేశామని అపుడు జడ్జి భాస్కర్ రెడ్డి బెంచ్ ముందు ప్రభుత్వ ప్లీడర్ రెవెన్యూ,న్యాయవాదుల మధ్య వాదనలు జరిగాయన్నారు. బాలయ్యకి అన్యాయం జరిగిందని ఒప్పుకొని జడ్జిమెంట్ ఇచ్చారని,రెస్పాండెంట్లు అందరికీ వెంటనే బాలయ్య పేరు ధరణిలో ఆన్లైన్ ఎంట్రీ చేయాలని కొత్త పాసు పుస్తకం ఇచ్చేయాలని హైకోర్టు జడ్జిమెంట్ ఆర్డర్ రావడం జరిగింది అని అన్నారు.ద తెలంగాణ రైట్స్ ల్యాండ్ పట్టాదారు పాసుపుస్తకాల చట్టం 202 ని అమలు చేయాలని హై కోర్టు ఆర్డర్ని అమలు చేయాలి,తహశీల్దార్ ఈ భూమి విషయంలో పాజిటివ్ రిపోర్టు ఆర్డీవో, కలెక్టర్ లకు పంపాలని కోరారు2019 నుంచి 2024 వరకు ఐదు సంవత్సరాల పాటు చాలా ఇబ్బందులు పడ్డారు అని తహశీల్దార్ చట్టాలు పటిష్ఠంగా అమలు చేయాలని బాధితులకు న్యాయం చేయాలన్నారు.

26న మహాధర్నను విజయవంతం చేయాలి







నవతెలంగాణ- మహమ్మదాబాద్

దేశంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో కార్మికులతో జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేశారు.. నవంబర్ 26న కేంద్ర బిజెపి ప్రభుత్వం విధానాలను వ్యతిరేకంగా జరిగే దేశవ్యాప్తంగా సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ వల్ల కనీస వేతనం, ఉద్యోగ భద్రత,సామాజిక,భద్రత,8 గంటల పని విధానం వంటి చట్టాలను రద్దు చేస్తున్నారని తెలిపారు.లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మిక సంఘాలు సంవత్సరాలుగా పోరాడుతున్నాయని గుర్తు చేశారు.కార్యక్రమంలో శివరాములు,రఘు, చంద్రమ్మ, వెంకటమ్మ, రాములు,కిష్టయ్య, వెంకటయ్య, సత్యమ్మ,నాగమణి, మొగులమ్మ, సంజమ్మ, రవి తదితరులు పాల్గొన్నారు

మహబూబ్ నగర్ : దేశవ్యాప్తంగా నవంబర్ 26వ తేదీ మంగళవారం కార్మిక, కర్షక, వ్యవసాయ కూలీల మహా ధర్నాను జయప్రదం చేయాలని కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. బీజేపీ మోడీ గవర్నమెంట్ మూడోసారి అధికారులకు వచ్చిన తర్వాత కార్మికులు, రైతు, కూలీలపై ప్రమాదకరమైన విధానాలు చేపట్టిందని, ప్రధానంగా కనీస వేతన అమలు చేయకపోవడం, పని గంటలు పెంచడం, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వర్తిపరచడము, రైతుల నల్ల చట్టాలను వెనక్కి తీసుకుంటానని చెప్పి పరోక్షంగా మళ్లీ ఆ చట్టాలను యథావిధిగా కొనసాగించాలని మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆయన ధ్వజమెత్తారు.మంగళవారం జిల్లా కేంద్రం లోని మున్సిపల్ టౌన్ నుంచి ప్రదర్శనగా తెలంగాణ చౌరస్తలో మహాధర్నా నిర్వహిస్తున్నా మన్నారు. ఇందులో అల్ ట్రేడ్ యూనియన్లు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు హాజరై విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

మహబూబ్ నగర్ : నవంబర్ 26వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జడ్పీ గ్రౌండ్ దగ్గర భవన నిర్మాణ కార్మికులతో , రైల్వే స్టేషన్ దగ్గర ఆటో కార్మికుల సమావేశాలలో టీయూసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.వెంకటేష్ , సిఐటియు టౌన్ కన్వీనర్ జి.రాజ్ కుమార్,ఐఎన్‌టియూసీ జిల్లా అధ్యక్షుడు రాముల యాదవ్ లు మాట్లాడుతూ సంక్షేమ బోర్డులో నిర్మాణ కార్మికులు కష్టం చేసి రూపాయి రూపాయి రూపాయి, రూపాయి దాచుకుంటే ఆ యొక్క బోర్డుని కేంద్ర బిజెపి ప్రభుత్వము ప్రైవేటు పెట్టుబడుదారులకు కట్టబెడుతుందన్నారు. తక్షణమే ప్రైవేటు సంస్థలకు సంక్షేమ బోర్డు ఉన్నది అప్ప చెప్పేదాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారుకార్యక్ర మంలో ఐఎన్టీయూసీ టౌన్ ఆటో యూనియన్ అధ్యక్షుడు బాబు మియా బీఆర్‌ఎస్ కె.వి నాయకులు రాజు, నాగేష్ నాయకులుబాలు,రమేష్,లక్ష్మయ్య పాల్గొన్నారు.

రైతు, కార్మిక వ్యవసాయ సంఘాల ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ - జడ్చర్ల

కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నవంబర్ 26న జిల్లా కేంద్రంలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక జిల్లా అధ్యక్షులు పోలే జగన్ అన్నారు.రైతు వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకిస్తూ నవంబర్ 26న మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో రైతు కార్మిక వ్యవసాయ సంఘాల ఆధ్వర్యంలో మహా ధర్నా కరపత్రాన్ని బాదేపల్లిలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యద ర్శులు ఈర్లపల్లి యాదయ్య, మేకల నరసింహులు, సత్యం, శ్రీశైలం, బుచ్చయ్య, రామ చంద్రయ్య ఇర్ఫాన్ ఉన్నారు.

నవంబర్ 22 నుండి 26 వరకు జీపు జాతర

నవతెలంగాణ - జడ్చర్ల

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు రైతుల పక్షపాత వైఖరి విధానాలను ప్రతిఘటించాలని నవంబర్ 22 నుండి 26 వరకు జీపు జాతర కార్యక్రమాలు విజయవంతం చేయండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు రైతుల పక్షపాత వైఖరి విధానాలను ప్రతిఘటించాలని నవంబర్ 22 నుండి 26 వరకు జీపు జాత కార్యక్రమాలు విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ అల్వాల్ రెడ్డి అన్నారు. నవంబర్ 22 నుండి రైతాంగ సమస్యలపై బాల నగర్లో ప్రారంభమైన యాత్ర జడ్చర్ల నేతాజీ చౌరస్తా యందు కళాకారులతో ఆటపాటలతో జీపు జాతర జడ్చర్ల చేరుకుంది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేతరి భీమయ్య,, ఏఐటీయూసీ జిల్లా నాయకులు భాగీ కృష్ణయ్య ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి సంతోష్, అధ్యక్షులు వెంకటేష్ గోపాల్, నరసింహ, మధు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
సోమవారం నవంబర్ 25, 2024 www.navatelangana.com

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

• ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి



నవతెలంగాణ- వనపర్తి రూరల్

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని 49 మందికి మెరుగైన వైద్యం కోసం మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం వనపర్తి పట్టణంలోని ఆయన నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 49 మందికి రూ.31.74 లక్షలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, నాయకులు ఎండి.బాబు, రాగి వేణు, కమర్‌మియా, ఎండీ సమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేద్దాం: ఎమ్మెల్యే



నవతెలంగాణ - వనపర్తి రూరల్

మహబూబ్‌నగర్ జిల్లా ఈనెల 30వ తేదీన జరుగనున్న సీఎం బహిరంగ సభను విజయవంతం చేద్దాం ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. మహబుబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం సీఎం సభ ఏర్పాట్లపై నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు ఎన్నం శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించారు.

వలస వెళ్లిన వారి వివరాలను ఫోన్ ద్వారా తెలుసు కోవాలి

• ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్ గంగ్వార్

నవతెలంగాణ-వనపర్తి రూరల్

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సమయంలో ఇళ్ల వద్ద అందుబాటులో లేనివారు, వలసల వెళ్లిన వారికి ఫోన్ చేసి వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన జార్ఖండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ గంగ్వార్ కలెక్టోంట్ నుంచి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్‌లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తాయని కాబట్టి వారి వివరాలను ఫోన్ చేసి సర్వే గురించి వివరించి వివరాలను క్రమబద్ధీకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. సర్వే, డేటా ఎంట్రీలో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల వారు వలసలు వెళ్లిన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్ధరీకరించుకోవాలని తెలిపారు. ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రణాళికా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సర్వే డేటా ఎంట్రీ ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలో నిర్వహించిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే నమోదు వివరాల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ ఆదివారం ప్రారంభించినట్లు ఎంపీడీఓ శ్రీరామ్‌రెడ్డి తెలిపారు. మండలంలో మొత్తం 14 గ్రామాల్లో దాదాపు 98 శాతం సర్వే పూర్తి అయినట్లు ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో మండల స్టాటిస్టి కల్ ఆఫీసర్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

సాహితీ పురస్కారం అందుకున్న తిరుమలేష్



తిరుమలేష్‌కు పురస్కారం అందజేసి సన్మానిస్తున్న నిర్వాహకులు

నవతెలంగాణ-వనపర్తి

కురుమూర్తి స్వామి ఆలయం ఆవరణలో ఆదివారం బెల్లం సత్యమ్మ స్మారక ట్రస్టు ఉమ్మడి పాలమూరు జిల్లాలో వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన వారికి ఆదివారం పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా అమరచింత మండల కేంద్రానికి చెందిన యువకవి ఉప్పరి తిరుమలేష్‌కు ఉత్తమ సాహితీ సేవా పురస్కారం అందజేశారు. తిరుమలేష్ రచించిన చిరుమొగ్గలు, తొలకరి జల్లు, నాగలి (దీర్ఘకవిత్వం), బతుకు నానీలు, బతుకమ్మ మొగ్గలు, నీధ్యాసలోనే, నీరాజనం, తిరుమలేశ సరళా శతకం సాహిత్య సృజనతో కూడుకున్నవని వక్తలు కొని యాడారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమరచింత సంస్థానాధీశులు రాజా శ్రీరాం భూపాల్ వారసులు మదనేశ్వర్ రెడ్డి, ఆలయ ఈఓ, పాలకమండలి చైర్మెన్ గౌని గౌవర్ధన్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, బెల్లం సాయిలు హాజరై ఉప్పరి తిరుమలేష్‌కు పురస్కారం అందజేసి ఘనంగా సత్కరించారు.

కరాటే మాస్టర్‌కు సన్మానం



కరాటే మాస్టర్ విజయ్‌ను సన్మానిస్తున్న జర్నలిస్టులు

నవతెలంగాణ- పెబ్బేరు

ఆల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన పెబ్బేరుకు చెందిన కుంగ్‌ఫూ కరాటే మాస్టర్ నలవాల విజయ్‌ను ఆదివారం దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు జాన్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలవర్ధన్, కుంగ్ ఫూ కరాటే మాస్టారు సాయిరాం ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాస్టర్ విజయ్ అనేక మంది విద్యార్థినీ, విద్యార్థులకు యుద్ధ విద్యలు నేర్పిస్తూ వారి భవిష్యత్తుకు మంచి పునాది వేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం మండల అధ్యక్షుడు గాడిమూడి మన్యం, రాష్ట్ర నాయకులు స్వామి, పాత్రికేయులు మధు సుధన్ గౌడ్, కే.ఎం భాష, రంజిత్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు ధర్నా చేసే నైతిక హక్కు లేదు

• పొలిటికల్ జేఏసీ మండల అధ్యక్షుడు మహేందర్

నవతెలంగాణ- మదనాపురం

ప్రజల విశ్వాసం కోల్పోయిన బీఆర్‌ఎస్ పార్టీకి ధర్నాలు చేసే నైతిక హక్కు లేదని బీసీ పొలిటికల్ జేఏసీ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు అన్నారు. మదనాపురం మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు లేని ప్రేమ గిరిజనులపై ఇప్పుడు ఎక్కడిదని ఆయన ప్రశ్నించారు. లగచర్ల మంటను మానుకోటకు విస్తరించాలన్న దురాలోచన ప్రయత్నాన్ని చైతన్యవంతులైన మహబూబాబాద్ ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. 10 సంవత్సరాల బీఆర్‌ఎస్ పాలనలో ప్రశ్నించిన వారిని బెదిరించి, జైల్లో పెట్టిన వారే ధర్నాలు, రాస్తారోకోలు అంటూ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజల విశ్వాసం కోల్పోయి కోర్టు అనుమతితో ఎన్ని ధర్నాలు చేసినా దండగే అని అన్నారు.

ప్రభుత్వ లక్ష్యం నెరవేరేనా..?

- సర్వేపై జనం అనుమానాలు
- కులగణన పేరుతో ఆర్థిక, ఇతర సమాచారం ఎందుకని ప్రశ్న
- పూర్తి వివరాలు చెప్పని కుటుంబాలు
- వంద శాతం పూర్తి కాని సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే

నవతెలంగాణ-వీపనగండ్ల

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేపై ప్రజలు ఎన్నో అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కులగణన సర్వే అంటూ ఆర్థిక, ఇతర వ్యక్తిగత సమాచారాన్ని సేకరించటం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. ఇదంతా ఇతర ఉద్దేశంతోనే ప్రభుత్వం సర్వే చేస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రభుత్వం అడిగిన 75 ప్రశ్నలకు అరకొర సమాచారం ఇచ్చినట్లు ఎన్యూమరేటర్లు తెలిపారు. అరకొర సమాచారంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరేనానని జనం చర్చించుకుంటున్నారు.

వీపనగండ్ల మండలంలో 7,046 కుటుంబాలు ఉండగా బ్లాకులుగా విభజించి 58 మంది ఎన్యూమరేటర్లతో సర్వే చేయించారు. మండలంలో మొత్తం 7,046 కుటుంబాల గాను 6,912 కుటుంబాల వివరాల నమోదైనట్లు అధికారుల సమాచారం. కాగా సర్వే కోసం వెళ్లిన ఎన్యూమరేటర్లకు కొన్ని ప్రశ్నలకు సమాధానాలు దాటవేసి నట్లు సమాచారం. ముఖ్యంగా ఆర్థిక వివరాలు, బ్యాంకుఖాతా, ఆధార్ కార్డు నెంబరు, వ్యవసాయ భూములు, ఫ్లాట్లు, కార్లు, ట్రాక్టర్లు, వాటికి సంబంధించిన వ్యవసాయ పరికరాలు తదితర వాటి వివరాలను అడగడంతో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో కోత విధిస్తారని అనుమానంతో అధిక శాతం జనం వాటి వివరాలు చెప్పకుండా ఎన్యూమరేటర్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటనలు ఉన్నాయి. ఆస్తులు, వాహనాల వివరాలు అడగడంతో అవి చెబితే భవిష్యత్‌లో రేషన్ కార్డు తొలగిస్తారని సర్వే అధికారులు అడిగిన వివరాలు చెప్పలేదని కొంత మంది జనం చెబుతున్నారు. కులగణన పేరుతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ సర్వేతో భవిష్యత్‌లో ఏమి జరుగుతుందో వేచి చూడాల్సిందేనని జనం చర్చించుకుంటున్నారు.



కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్న ఎన్యూమరేటర్లు(ఫైల్)

వంద శాతం పూర్తి చేస్తాం

• ఎంపీడీవో శ్రీనివాసరావు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన కో సం చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే వీపనగండ్ల మండలంలో 98.12 శాతం నమోదైనట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. మండలంలో 14 గ్రా మపంచాయతీలో 58 మంది ఎనిమినేటర్లతో ఈ నెల 9 నుంచి సమగ్ర ఇం టిం టి కుటుంబ సర్వే నిర్వహించినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా 7,046 కు టుంబాలకు గాను 6,9 12 కుటుంబాల వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు. సర్వే పత్రాల్లో నమోదు చేసిన వివ రాలను ఎన్యూమరేటర్ల ద్వారా ఎంపీడీవో కార్యాలయంలో డాటా ఎంట్రీ చేయించనున్నట్లు తెలిపారు. మిగిలిపోయిన కుటుంబాలు చాలావరకు వలస వెళ్లారని వారి ఫోన్ నెంబర్లు సేకరించి రెండు మూడు రోజుల్లో వారి వివరాలు కూడా నమోదు చేసి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే 100 శాతం పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

వ్యక్తిగత సమాచారం అడిగారు



సమగ్ర కుటుంబ సర్వేలో కులానికి సంబంధించిన వివరాలే తీసుకోవాలి కానీ 75 రకాల సమాచారం అడిగారు. భూమి పాసుబుక్, వాహనాలు, వ్యక్తిగత సమాచారం ఇస్తే ప్రభుత్వ పథకాలు వస్తాయోరావోనని అనుమానంగా ఉంది.

– జనార్దన్ రెడ్డి, సంపత్రావుపల్లి

మత సామరస్యాన్ని కాపాడుకుందాం

- వామపక్ష నాయకులు
- విజయవంతమైన మతోన్మాద వ్యతిరేక జిల్లా సదస్సు



సదస్సులో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

మత సామరస్యాన్ని కాపాడుకుందామని వామపక్ష నేతలు పిలుపు నిచ్చారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని యాదవ భవనంలో సీపీఎం, సీపీఐ, సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీల ఆధ్వర్యంలో మతోన్మాద వ్యతిరేక జిల్లా సదస్సు నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు డి.బాల్ రెడ్డి, సీపీఐ వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్, సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ వనపర్తి డివిజన్ కార్యదర్శి గణేష్ అధ్యక్షతన జరిగిన సదస్సులో ముఖ్య వక్తలుగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎండీ.జబ్బార్, సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి హనుమంతు, సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకుడు అరుణ్‌కుమార్ హాజరై ప్రసంగిస్తూ మతోన్మాద విద్వేష శక్తుల నుండి తెలంగాణ రాష్ట్రాన్ని రక్షించుకుందామని, శ్రామికుల ఐక్యతను బలోపేతం చేద్దామని, లౌకిక రాజ్యాంగాన్ని రక్షించుకుందామని పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ మనుషులను మనుషులుగా చూడకుండా మత దృష్టితో చూస్తూ జంతువులను, గోవులను ప్రేమిస్తాం, మనుషులను విడదీస్తూ మెజార్టీ ఓటు బ్యాంకుగా ఉపయోగించుకునేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల తర్వాత తెలంగాణలో ప్రజల మధ్య మతపరమైన విభేదాలు పెంచేందుకు బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయన్నారు. ప్రజలు ధరల పెరుగుదల వల్ల, నిరుద్యోగం, ఉపాధి సమస్యలతో సతమతమవుతుంటే వాటిని పట్టించుకోకుండా పక్కదారి పట్టించేందుకు మతపరమైన ఎజెండాను ముందుకు తెస్తుందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి పదేళ్లు అయినా రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న హామీలను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని, దీనిని కప్పి పుచ్చేందుకు రాష్ట్రంలో బీజేపీ ఎంపీలు, మంత్రులు మతోన్మాద రాజకీయాలతో చిచ్చు పెడుతున్నారన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు, కేంద్రమంత్రులు రాష్ట్రానికి నిధులు, అభివృద్ధి పథకాలు తేవాల్సింది పోయి ప్రజల మధ్య మత విభజన పెంచడానికి ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో దళితులపై 120 కుల దురహంకార హత్యలు జరిగితే 119 హత్యలపై పరివార్ శక్తులు నాగరాజు హత్య విషయంలో మాత్రమే ముస్లిం నేరస్థులు కాబట్టి హిందూ ముస్లిం ఘర్షణగా సృష్టించే ప్రయత్నం చేసిందని కావున భారత లౌకిక రాజ్యాంగాన్ని రక్షించుకుందాం. మత సామరస్యాన్ని కాపాడుకుందామన్నారు. బీజేపీ మతం పేరుతో విభజన రాజకీయాలు చేస్తుందని, వామపక్షాలు వర్గ ఐక్యత కోసం ఐక్య పోరాటాలు నిర్మిస్తున్నామన్నారు. దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు, సంపన్నులకు సంపద పెంచేందుకు పేదలపై భారాలు వేసేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని వారు విమర్శించారు. భిన్నత్వంలో ఏకత్వంగా జీవించేందుకు మతసామరస్యాన్ని పెంచేందుకు నూటికి 90 మంది కార్మిక, కర్షక ఐక్యతను కాపాడేందుకు వారి హక్కుల సాధన కోసం ఉద్యమిస్తున్నది వామపక్షాలేనని రాబోయే కాలంలో మరిన్ని ప్రజా ఉద్యమాలను ఉధృతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. లక్ష్మి , ఎం. రాజు, గోపి ,పట్టణ సిపిఎం కార్యదర్శి పరమేశ్వర చారి ,జిల్లా కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు, ఆది ఆర్ .ఎస్. రమేష్, గుంటి వెంకటయ్య, మహబూబ్ పాషా సిపిఐ జిల్లా నాయకులు కళావతమ్మ, మోష , గోపాలకృష్ణ, సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్, నాయకులు రాజు, రాజన్న కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.



సదస్సుకు హాజరైన వామపక్ష నాయకులు, కార్యకర్తలు

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం

• మార్కెట్ చైర్పర్సన్ గౌని ప్రమోదిని రెడ్డి

నవతెలంగాణ- పెబ్బేరు

రైతులకు ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకుందని పెబ్బేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గౌని ప్రమోదిని రెడ్డి అన్నారు. పెబ్బేరు మండలం సూగురు గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వరికి మద్దతు ధరతో పాటు సన్న రకం వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ సుగురు నరసింహనాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, యుగంధర్‌రెడ్డి, రాజేష్, శ్రీనివాసులు, అంజనేయులు, బిక్కెన్ రాముడు, సితార వెంకటేష్, సయ్యద్ యూసుప్, మహిళా సంఘం గ్రామ అధ్యక్షురాలు, మహిళలు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రమోదిని రెడ్డి

రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట



సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ- మదనాపురం

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ పార్టీ దంతనూరు గ్రామ అధ్యక్షుడు ఉప్పరి వెంకటన్న అన్నారు. వరి ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలో బోనస్ పడ్డ సందర్భంగా ఆదివారం మదనాపురం మండలం దంతనూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు ఏఐసీసీ అధినేత్రి సోనియా గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం లోనే రైతులకు రుణమాఫీ సన్న వడ్లకు రూ.500 బోనస్ వేసి గిట్టుబాటు ధర కల్పిస్తున్న విధానాన్ని చూసి బీఆర్‌ఎస్ నాయకులు ఓర్వ లేక పోతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పావని, నాయకులు రాజవర్ధన్ రెడ్డి,గుగ్గిల్ల రాములు,నరసింహులు,నాగరాజు గౌడ్,కిరణ్, నరసింహ,శ్రీనివాస్,అరుణ్,రామచారి,శివ, చందు, పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని కత్తెపల్లి, తుంపల్లి గ్రామాల్లో రేచింతల్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దళారులతో మోసపోకుండా రైతులు వరి కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ కార్యదర్శి రవికుమార్ డైరెక్టర్లు నరసింహ, రాములు, దేవేంద్రం, గ్రామస్తులు మహిపాల్‌రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, దోమ శ్రీనివాస్ రెడ్డి, కే విష్ణువర్ధన్ రెడ్డి , కురువ మాసన్న , కొండన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు



ఎమ్మెల్యే మేఘారెడ్డి చేత ప్రశంసా పత్రాలు అందుకుంటున్న విద్యార్థులు

నవతెలంగాణ- వీపనగండ్ల

వనపర్తి జిల్లా కేంద్రంలో మూడు రోజులుగా నిర్వహించిన 52వ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో వీపనగండ్ల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు బి. గౌతమ్ చక్రి. పి చరణ్ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మెఘా రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్ శ్రీనివాసులు, మహేష్ తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి ప్రదర్శనకు రేడియంట్ హైస్కూల్ విద్యార్థి ఎంపిక



నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని సూర్య చంద్ర స్కూల్లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ మనక్-54 ప్రదర్శనలో రేడియంట్ హైస్కూల్ విద్యార్థి జీ. అభ్యుదయ్ ప్రదర్శన 'స్మార్ట్‌వాకర్ విత్ అడ్జస్టబుల్ లెగ్స్' ప్రదర్శన రాష్ట్రస్థాయి కి ఎంపికైంది. ఈ సందర్భంగా విద్యార్థి అభ్యుదయ్‌ను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జీ.చిన్నారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎంపికై అక్కడ కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గద్దె కౌసల్య, గైడ్ టీచర్ విజయ భాను, శ్రీరంగాపురం మాజీ జెడ్పీటీసీ రాజేంద్రప్రసాద్, భాస్కర్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు పట్టణం 4వ వార్డుకు చెందిన రఫిక్ శనివారం మృతి చెందాడు. విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ తెలపడంతో ఆయన ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి దృష్టికి తీసు కెళ్లగా ఆయన బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపి తక్షణ సహాయం కింద రూ.5వేలు అందజేశారు.

అక్రమంగా మట్టి తరలింపు: బీఎస్పీ

నవతెలంగాణ-మదనాపురం

మదనాపురం మండలంలోని గోవిందహళ్ళి గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణానికి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని బీఎస్పీ మండల నాయకుడు నీళ్ళ బుచ్చయ్య తెలిపారు. మదనాపురం మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడారు. అధికారుల నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా మదనాపురం నుండి మట్టిని గ్రామంలోని రోడ్డు నిర్మాణానికి వినియోగిస్తున్నారన్నారు. ఈ విషయంపై తాసిల్దార్‌ను ఫోన్ ద్వారా అడుగగా ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారన్నారు. తెఅక్రమంగా మట్టిని ఉపయోగిస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకువాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసన్న, దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జ్ వినోద్ కుమార్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
సోమవారం | నవంబర్ 25, 2024 | www.navatelangana.com

వరి కొనుగోలులో కోతలు విధిస్తే చర్యలు తప్పవు

- ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

వరి కొనుగోలులో కోతలు విధిస్తే చర్యలు తప్పవని ఎక్సైజ్, పర్యాటక, సంస్కృత, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం మండలం పరిధిలోని సాతాపూర్ గ్రామం, చంద్రకల్ గ్రామాలలో వరి కనుగోలు కేంద్రాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్య శాతం పరిశీలన చేసి, కాంట చేసిన వెంబడే ఆ యొక్క రైతుకు సంబంధిత వ్యవసాయ అధికారులు, పీఏసీఎస్ అధికారులు సంతకాలు చేసి ప్రతి ఒక్క రైతుకు రషీదు ఇవ్వాలన్నారు. అలాగే రషీదులో ఉన్న ధాన్యంకి సరిపడ డబ్బులు వారి అకౌంట్‌లో డబ్బులు పడే విధంగా అధికారులు పనిచేయాలన్నారు. అలాగే రైస్ మిల్లర్లు కనుగొలు కేంద్రం దగ్గరనే పరిశీలించుకోవాలని, రైస్ మిల్లర్లు కాంట అయిన వరి ధాన్యాన్ని కోతలు విధంచకుండా చూడాలని ఎవరైనా కోతలు విధిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ బుడుగు శ్రీనివాసులు, వైస్ చైర్మన్ మెరుగు రాజు, మాజీ ఎంపీపీ వరదరాజుల వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు మేకల చంద్రయ్య, మాజీ ఎంపీటీసీలు దండు నర్సింహా, డి.రవికుమార్, బద్య నాయక్, దర్మేందర్, మాజీ సర్పంచ్ వి.సత్యం, విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కొండల్ రావు, సింగల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోహన్ లాల్ మృతి బాధాకరం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-అచ్చంపేట

ఆర్టీసీ యూనియన్ నాయకుడు మోహన్‌లాల్ మృతి బాధాకరమని, ఆయన మృతి ఆర్టీసీ యూనియన్, గిరిజన సంఘానికి, కుటుంబానికి తీరనిలోటని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన మోహన్ లాల్ దశ దినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మోహన్ లాల్ కుటుంబానికి కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా ఎల్లవేళలా బాధ్యత కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. ఆర్టీసీ కార్మికులకు తన వంతుగా రాష్ట్రస్థాయిలో యూనియన్ నేతగా ఉండి వారి సమస్యలను పరి ష్కరించిన మహా నాయకుడు మోహన్ లాల్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్ రెడ్డి, గిరిజన సంఘం నాయకులు, గిరిజన, ఉపాధ్యాయ సంఘం నాయకులు బిచ్చ నాయక్, బలరాం, మాజీ సర్పంచ్ శత్రు నాయక్, కటకం రఘురాం, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటర్ నమోదును పరిశీలించిన ఆర్డీవో



నవతెలంగాణ-తిమ్మాజిపేట

ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ ఆర్‌డిఓ సురేష్ ఆదివారం పరిశీలించారు. మండలంలోని మరికల్, తిమ్మాజిపేట గ్రామాలలో నిర్వహిస్తున్న ఓటర్ నమోదుపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 23, 24 తేదీలలో ఓటర్ నమోదు కార్యక్రమం అధికారులు చేపట్టారు. ఓటర్ నమోదుపై అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దార్ రామకృష్ణయ్య, ఆర్ఐ రవిచంద్ర, బీఎల్వోలు ఉన్నారు.

చిన్నారులను దీవించిన ఎంపీపీ



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని గంట్రావుపల్లి గ్రామానికి చెందిన బోల్గం సాయిరాం, సుజాతల ఆహ్వానం మేరకు పుట్టుచీర కార్యక్రమానికి మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ హాజరై ఆశీర్వదించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య, మండలం మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు లోకినే ని లక్ష్మణరావు, దేవుని తిరుమలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ వి.సత్యం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ రావు, వెన్నచర్ల గ్రామ మాజీ ఎంపీటీసీ డి.రవికు మార్, కవి గాయకుడు డా.గాదరి చంద్రశేఖర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో పాడి ఆవు మృతి



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన షాంపూరి కృష్ణయ్యకు చెందిన పాడి ఆవు ఆదివారం ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఎర్త్ వైరు తగిలి మృతి చెందింది. వివరాల్లోకి వెళితే శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారి నక్షత్ర హోటల్ సమీపంలోనీ వ్యవసాయ పొలంలో కృష్ణయ్య తనకున్న ఆవులను గడ్డి మేపేందుకు పొలంలో వదిలివేయగా పొలంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఉన్న ఎత్తు వైరు తగలడంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందినట్లు రైతు తెలిపారు. వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందజేసి అవును కాపాడుకునేందుకు ప్రయత్నం చేయగా అప్పటికి మృతి చెందినట్లు గుర్తించినట్లు కృష్ణయ్య తెలిపారు. సుమారు ఆవు విలువ రూ.80వేలు ఉంటుందని, ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని రైతు కోరారు. సంఘటన స్థలానికి గ్రామ లైన్‌మెన్ బంగారి, పశువైద్య శాఖ అధికారులు సందర్శించి ఆవుకు పోస్టుమార్టం నిర్వహించారు.

ప్రమాద వశత్తు పూరి గుడిసె దగ్ధం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని కొత్తయాపట్ల గ్రామానికి చెందిన ముష్టిగొల్ల నరసింహ అనే వ్యక్తి ప్రమాదవశత్తు పూరి గుడిసె దగ్ధమై రూ.3లక్షల ఆస్తి నష్టం జరిగిం దని బాధితుడు నరసింహ తెలిపారు. గత పదేళ్ల క్రితం తన స్వంత పొలంలో పూరి గుడిసె నిర్మించుకొని పొలం దగ్గరనే నివాసం ఉంటూ వ్యవసాయం చేసు కొని జీవనం సాగించుకుంటున్నానని ఆయన తెలిపారు. శనివారం రాత్రి వారు పొలం పనులు ముగించుకొని నిద్రపోయాక మధ్యరాత్రి ఆకస్మికంగా గుడిసెలో నుంచి మంటలు రావటంతో వారు మంటలు ఆర్పే ప్రయత్నం చేశామనీ, కానీ అప్పటికి పూర్తిగా మంటలో తనకు ఉన్న బియ్యం, జొన్నలు, పదివేల నగదు, తులం బంగారు, బట్టలు, గాడేం సామాగ్రి, పొలం కోసం తెచ్చిన యూరియా బస్సులు ఇతర ఎరుపు బస్తాలు, మోటర్ సామానులు, పైపులు, కోళ్ళు, గొర్రెలు అగ్ని ప్రమాదంలో కాలిపోవటం వల్ల సర్వస్వం కోల్పోయానని బాధితుడు తెలిపాడు. వీటి విలువ సుమారు రూ.3లక్షలు ఆయన తెలిపారు. ప్రమాదంలో జరిగిన నష్టాన్ని ప్రభుత్వం చేయూతనిచ్చి ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

బస్టాండ్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని కొల్లాపూర్ వెళ్లే బస్టాప్ దగ్గర ఉన్న బస్సు సెంటర్ దగ్గర షెల్టర్‌లో ఆదివారం ఉదయం బస్టాండ్‌లో నిద్రిస్తున్న శవం కనపడడంతో గ్రామస్తులు, ప్రయాణికులు పోలీస్ స్టేషన్‌కు తెలిపారని ఎస్సై సతీష్ కుమార్ తెలిపారు. విషయం తెలిసిన వెంబడే సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా చుట్టుపక్కల వారిని అడగ తమకు తెలి యదని తెలపడంతో గుర్తు తెలియని శవాన్ని నాగర్‌కర్నూల్ ఏరియా ఆస్పత్రికి తరలించినట్టు తెలిపారు. ఎవరై నా ఈ శవాన్ని గుర్తిస్తే 8712657725 ను తెలిజేయాలని ఎస్సై కోరారు.

మైసమ్మ దేవతకు ముక్కులు తీర్చుకున్న భక్తులు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని నాయనోనిపల్లి శివారులో వెలసిన నాయనోనిపల్లి మైసమ్మ జాతరకు ఆదివారం భక్తుల సంఖ్య పెరిగింది. ప్రతి ఆది వారం జరిగే మైసమ్మ జాతరకు భక్తుల రద్దీ పెరిగింది. పలు గ్రామాల నుంచి పట్టణాల నుంచి వచ్చిన భక్తులు మైసమ్మ దేవతకు భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. హుండీ ఆదాయం లక్ష రూపాయలు వచ్చిందని మైసమ్మ ట్రస్ట్ చైర్మన్ బుడుగు శ్రీనివాసులు, ఈవో రామశర్మలు తెలిపారు.

పేదలకు సేవ చేయడమే అనిల్ రెడ్డి లక్ష్యం : కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-ఊరుకొండ

బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించాలని లక్ష్యంతో ఎంతోమందికి తనకు తోచిన సహాయం చేస్తున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి ఆపద్బాంధవుడని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం ఊరుకొండ మండలం జకినాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అమ్మపల్లి తండాకు చెందిన సభావత్ నిరంజన్ నాయక్(50) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. స్థానిక కాంగ్రెస్ నాయ కుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు. జననేత జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షణ సహాయం కింద రూ.5వేలు అందజేశారు. మాజీ ఉప్ప సర్పంచ్ కృష్ణా రెడ్డి రూ.2వేలు, అదే విధంగా దేశీయ నాయక్ రూ.1000 అందజేశారు. మొత్తం రూ.8వేలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీను నాయక్, మేఘావత్ దేవిలాల్, భాస్కర్, శ్రీను, హరి కిషన్, రమేష్, సోమ్లా తదితరులు పాల్గొన్నారు.

సర్వే డేటా ఎంట్రీలో..

పొరపాట్లకు ఆస్కారం ఇవ్వద్దు

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జార్ఖాండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సర్వే డేటా ఎంట్రీలో నాణ్యత చాలా ముఖ్యమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తేయి. కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమబద్ధకరించుకోవాలన్నారు. వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్ధరీకరించుకోవాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయన్నారు. ఈ పాఠశాలలో ఆహారం, పరిశుభ్రతపై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టికి సారించిందని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే 96శాతం పూర్తయిందని, సర్వేలో జిల్లాలో మొత్తం 2,50,596 నివాసాలు గుర్తించగా శనివారం వరకు 2,39,321 (96శాతం) నివాసాలలో సర్వే పూర్తి చేసినట్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉపముఖ్యమంత్రికి వివరించారు. రానున్న రెండు రోజుల్లో 100శాతం సర్వేను పూర్తి చేస్తామన్నారు. ఏదైనా కుటుంబాల వారు ఇతర ప్రాంతాలకు వెళ్లి ఇంటిని తాళం వేసిన కుటుంబాలకు సమాచారం అందించి, వారి కుటుంబ సభ్యులతో వివరాలను కనుక్కొని సర్వే ప్రక్రియను పూర్తి చేస్తామని వెల్లడించారు. సర్వే పూర్తయిన కుటుంబాలకు సంబంధించిన వివరాల కంప్యూటరీకరణ ప్రక్రియను సజావుగా సాగేందుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. అందుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లపై శనివారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు.సర్వే వివరాలు కంప్యూటరీకరణలో సర్వే డేటా నమోదులో తప్పులు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని, డేటా ఎంట్రీ వివరాల నమోదును త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా జిల్లాలో చర్యలు తీసుకుంటామన్నారు. సర్వే పత్రాల భద్రత విషయంలో తగు జాగ్రత్తలను పాటిస్తామని తెలిపారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలలు, వసతి గృహాలకు ప్రతి వసతి గృహానికి, గురుకులానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించామని, ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో విద్యార్థులకు కావాల్సిన సదుపాయాలతో పాటు మెనూ ప్రకారం భోజనం అందించడంతో పాటు అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో పాటు ప్రతి వారంలో రెండుసార్లు పాఠశాలు, గురుకుల పాఠశాలు, హాస్టళ్లను తనతో పాటు అదనపు కలెక్టర్లు కూడా సందర్శిస్తున్నట్లు కలెక్టర్ డిప్యూటీ సీఎంకు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కల్వకుర్తి నియోజకవర్గంలో..

సంపూర్ణ అంధత్వ నిర్మూలనే లక్ష్యం..!

- టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

సంపూర్ణ అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ ముందుకు సాగుతుందని ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని కల్వకుర్తి, వెల్దండ, ఆమనగల్లు మండలాలలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందని ఆయన తెలిపారు. ఆమనగల్లు పట్టణంలో 5వ రోజు కొనసాగుతున్న ఉచితకంటి వైద్య శిబిరాన్ని ఆయన ఆదివారం సందర్శించారు. కంటి వైద్య శిబిరంలో ప్రారంభమైన కంటి శుక్లాల ఆపరేషన్లు 30మంది పేషెంట్లకు విజయవంతంగా ఆపరేషన్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. 27 బుధవారం వరకు విడతలవారిగా కొనసాగనున్న ఆపరేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. 25వ తేదీ వరకు ఉచిత కంటే వైద్య శిబిరాలు నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐక్యత ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. నియోజకవర్గంలో సంపూర్ణ అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా ఉచిత కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నానని, నియోజకవర్గ మారుమూల గ్రామాల ప్రతి నిరుపేద కుటుంబానికి మా ఐక్యత ఫౌండేషన్, ఉచిత కంటి వైద్య సేవలను అందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. వచ్చే నాలుగేళ్ల కాలంలో వైద్యంతో పాటు, నిరుద్యోగ యువతను దృష్టిలో ఉంచుకొని ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించినట్లు చెప్పారు. కల్వకుర్తి నియోజకవర్గంలో విద్య, వైద్య, ఉపాధి రంగాలలో సేవలు అందించేవిధంగా ముందుకు సాగుతామని తెలిపారు. ఉచిత కంటి శిబిరంలో ఈరోజుతో సుమారు 3500 మందివరకు ఉచిత కంటి వైద్య శిబిరాలలో పరీక్షలు చేయించుకున్నారని, వీరిలో 2500 మంది పేషంట్లకు కంటి పరీక్షలు నిర్వహించగా, దాదాపు 1800 మందికి పైగా పేషంట్లు ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామన్నారు. ఇప్పటి వరకు కంటి శుక్లాల సర్జరీకి 100కి పైగా సెలెక్ట్ అయ్యారని, వీరందరికీ 27 వరకు ఆపరేషన్లు పూర్తి చేస్తామని వివరించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పోలీస్ చంద్రశేఖర్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, జైపాల్ రెడ్డి, నరేందర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, ఖాదర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్, మైసయ్య, మల్లేష్ నాయక్, కొండల్ రెడ్డి, అభినవ్ రెడ్డి, ఇమ్రాన్, కొండల్ యాదవ్, రమేష్ నాయక్, మల్లయ్య రఘు, శేఖర్, యాదయ్య, శ్రీపతి, శ్రీను, నరేష్, మహేష్, కాకిశివ, భాస్కర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ..

26న నిరసనలు

నవతెలంగాణ-కోదేరు

కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరించే రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలో ఈనెల 26 జరిగే నిరసన కార్యక్రమంలో జిల్లాలోని వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.నరసింహ పిలుపునిచ్చారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచుతూ, రోజుకు రూ.600 కూలీ ఇవ్వాలని, పెండింగ్ బకాయిలను చెల్లించాలని, పట్టణ ప్రాంతాలకు ఉపాధి హామీ పథకం పనిని విస్తరించాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని, కౌలు రైతులను గుర్తించి అన్ని పథకాలు చేసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధిక ధరలను తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కేరళ తరహాలో 16 రకాల నిత్యవసర వస్తువులను సరఫరా చేయాలని డిమాండ్ చేస్తుంది.

మహిళా సాధికారత పెంపొందించాలి..

మహిళలు, చిన్నపిల్లలు, దళితులు, గిరిజనులు, మైనార్టీలపై జరుగుతున్న దాడులను, హత్యలను అత్యాచారాలను, అరికట్టాలని సత్వర న్యాయం అందించే న్యాయస్థానం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మతాల మధ్య విభజన ఆపాలి. రాజ్యాంగంలో పొందుపరచుకున్న లౌకిక సాంప్రదాయాలను కాపాడాలి. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ కరణ ఆపాలన్నారు. రక్షణ, రైల్వే, ఆరోగ్యం, విద్యుత్తు ప్రైవేటీకరించొద్దన్నారు. గృహాలకు ఉచిత విద్యుత్తు 300 యూనిట్ల వరకు ఇవ్వాలని, స్మార్ట్ మీటర్లను పెట్టవద్దన్నారు. ఈ సమస్యలపై కేంద్ర ప్రభుత్వం దిగివచ్చే విధంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.నరసింహ విజ్ఞప్తి చేశారు.

సంక్షేమంలో సుంకిరెడ్డి ఒక భరోసా

- పలకరింపులో ఆనందం ఆప్యాయత
- కడుపులో తియ్యదనం... మాటల్లో నూతన తేజం
- ఐక్యతా పౌండేషన్ చైర్మెన్ టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

మేము కంటి చూపు వచ్చిందన్న సంతోషం కంటే సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి చూపిన ప్రేమ రెట్టింపు సంతోషాన్ని ఇచ్చింది. మాకు ఖర్చు లేకుండా చికిత్స అందిన దానికంటే సుంకిరెడ్డి పలకరింపు మమ్ములను ఆనంద బాష్పాలను కంటి నుండి వచ్చేలా చేసింది. మాతోడు నీడ మాకు బరోసా ఆసరా అన్ని సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అని నమ్ముకున్నాం. ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నతమైన సేవలు అందించడానికి అన్ని అవకాశాలు రావాలని మనుస్ఫూర్తిగా కోరుకుంటున్నామని చికిత్సకు వచ్చిన వందలాది ఆనంద బాష్పాలతో చెప్పడం అక్కడి వారిని కదిలించింది. వారి మాటల్లోనే..

- నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



మా చేతిలో చిల్లి గవ్వ లేదు : వృద్ధురాలు లక్ష్మమ్మ

నేను ఇక్కడికి కండ్లలో నీరు కారుతుంటే వచ్చాను. మా చేతిలో చిల్లి గవ్వ లేదు. అందుకే ఇక్కడ సుంకిరెడ్డి ఉచితంగా కంటి ఆపరేషన్ చేస్తున్నారని తెలిసి ఇక్కడి వచ్చాను. కండ్లు బాగయితే నేను ఏదో ఒక పని చేసుకొని బతుకుతాను.

నాకు కొడుకులు, బిడ్డలు లేరు : చంద్రయ్య

నాకు కొడుకులు, బిడ్డలు లేరు. ఓ కొడుకు ఇటీవలనే చనిపోయాడు. రెక్కల కష్టం తప్ప ఆస్తులు లేవు. ఎన్నో సార్లు ఆస్పత్రికి పోయినా ఫలితం లేదు. నాకు కంటి మీద పొరలు వచ్చాయని చెప్పారు. రూ.25 వేలు ఖర్చు అవుతుందన్నారు. తినడానికి తిండి గింజలు లేని నేను అంత డబ్బులు ఏడ తేవాలి. చౌదరిపల్లి సారు కంటి పరీక్షలు చేస్తున్నారని తెలిసి ఇక్కడికి వచ్చాను.



ఫ్రీగా కంటి పరీక్షలు చేస్తున్నారు : మహిళ రాములమ్మ

ఆపరేషన్ అయితే వేలల్లో ఖర్చు ఉంటుంది. ఐక్యత పౌండేషన్ వారు ఉచితంగా చికిత్సలు కంటి ఆపరేషన్లు చేస్తున్నారు. అద్దాలు ఫ్రీగా ఇస్తున్నారు.

నేను హైదరాబాద్ నుండి వచ్చాను : సీతమ్మ

నేను హైదరాబాద్ నుండి వచ్చాను. రోజు అడ్డా కూలీగా బతికే నాకు కంటి ఆపరేషన్ కోసం రూ.50వేలు ఖర్చు అవుతాయని చెప్పారు. కూలీ పనులకు పోయి బతికే మాకు అంత స్థోమత లేదు. అందుకే ఆమన్‌గల్‌లో ఉచితంగా ఆపరేషన్ చేస్తారని తెలిసి వచ్చాను.

కంటి చూపు వస్తే.. జీవితాంతం రుణపడి ఉంటాను : బాలయ్య

ఆయన ఆయన పిల్లలు భార్య సుఖ సంతోషాలతో జీవించాలి. పేదలకు సేవ చేసే శక్తి మరింత ఇవ్వాలి. నేను గతంలో వెల్దండలో చేసిన ఉచిత శిబిరానికి వచ్చాను. అప్పట్లో ఆపరేషన్ కాలేదు. ఇప్పుడు ఆపరేషన్ చేస్తామని చెబుతున్నారు. కంటి చూపు వస్తే.. జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటాను

నా కంటి చూపు చూయించే ఆర్థిక స్థోమత లేదు : దేవయ్య

నాకు ఇద్దరు కుమార్తెలు ఇద్దరు కుమారులు వారికి పెళ్లీలు చేశాను ఎవరి కుటుంబాలు వారు పోషించుకుంటున్నారు. నా కంటి చూపు చూయించే ఆర్థిక స్థోమత వారికి లేదు. అందుకే కంటి చూపు లేక ఇంటిదగ్గరే ఉండే వాడిని ఇక్కడ పైసలు లేకుండా చిక్తిత్స చేస్తారని తెలిసి వచ్చాను.

అన్నం పెట్టి ఆపరేషన్ చేసి ఇంటికి పంపే అరుదైన దేవుడు : శ్రీధర్

ఏ దవాఖానకు పోయినా చీటీ రాసింది మొదలు మందులు రాసేదాక డుబ్బులు లేనిదే పనులు జరగవు. ఆపరేషన్ అయితే వేలల్లో ఖర్చు ఉంటుంది. ఐక్యత పౌండేషన్ వారు ఉచితంగా చికిత్సలు ఆపరేషన్లు, అద్దాల పంపిణీతో పాటు ఆపరేషన్ స్థాయిని బట్టి చెన్నైకి పంపడం ఇవన్ని ఉచితంగా చేస్తున్నారు. రూ. మూడు వేల విలువ చేసే కండ్ల అద్దాలు ఇస్తున్నారు. అన్నం పెట్టి ఆపరేషన్ చేసి ఇంటికి పంపే అరుదైన దేవడు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి.

రెట్టింపు ఉత్సాహంతో మరింత సేవలందిస్తా..

- మీ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

ఈసందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి స్పందిస్తూ మీకు కంటి చూపు విషయంలో ఎటువంటి సమస్య ఉన్నా..ఐక్యత పౌండేషన్ ఏర్పాటు చేసిన ఉచిత కంటి చికిత్సా శిభిరంలో చికిత్స చేయించుకోండి ఈ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మీ ఆందమైన కన్నుల ద్వారా వీక్షించండి. కంటి చూపుతో ఈ ప్రపంచాన్ని ఆస్వాదించాలని మనుస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.మీ ఆశీర్వాదం ద్వారా రెట్టుంపు ఉత్సాహంతో మరింత సేవలు అందిస్తాం.

లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు నిర్వహించాలి

- సీపీఐ(ఎం) కోడేరు మండల కమిటీ డిమాండ్



నవతెలంగాణ-కోడేరు

ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్లు తదితర సంక్షేమ పథకాల అమలుకు లబ్దిదారుల ఎంపిక కోసం గ్రామసభలు నిర్వహించాలని సీపీఐ(ఎం) కోడేరు మండల కమిటీ సమావేశం తీర్మానించి డిమాండ్ చేసిందని మండల కార్యదర్శి పి.నరసింహ తెలిపారు. ఆదివారం కోడేరు మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో కాకం వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించిన కోడేరు మండల కమిటీ సమావేశం మండలంలోని వివిధ సమస్యలపై చర్చించిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల్లో చేసిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని సమావేశం డిమాండ్ చేసిందని తెలిపారు. నూతన పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామంలో ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడంలో లబ్దిదారులను ఎంపిక చేయడముకోసం విధిగా గ్రామసభను నిర్మించాలని నిర్దేశిస్తున్నందున అధికారులు గ్రామసభలు నిర్వహించాలని సమావేశం తీర్మానించిందని తెలిపారు. గ్రామ సభలు నిర్వహించడం కోసం ఆయా గ్రామాల్లో ప్రజలు అధికారులపై ఒత్తిడి తేవాలని సమావేశం ప్రజలకు సూచించిందని తెలిపారు. రేషన్ షాప్‌ల ద్వారా కేరళ ప్రభుత్వం తరహాలో 16 రకాల సరుకులు ఇవ్వాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సమావేశం తీర్మానించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు పి.రవి, యాలాల రవి, శివశంకర వరప్రసాద్, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

'మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలి'



నవతెలంగాణ-పెంట్లవెల్లి

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు తలపెట్టిన సింహ గర్జనను డిసెంబర్ 1న విజయవంతం చేయాలని పీవీ.రావు మాల మహానాడు జాతీయ కమిటీ నాయకులు మూలే మేఘరాజు పిలుపునిచ్చారు. ఆదివారం పెంట్లవెల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. మాలలకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఖండిస్తూ పీవీ.రావు మాల మహానాడు, మాలలు అందరూ ఉద్యమించక తప్పదన్నారు. ఎస్సీ వర్గీకరణకు వత్తాసు పలికిన రాజకీయ పార్టీలకు మనుగడ ఉండబోదని హెచ్చరించారు. మాలలు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైనదని ముందుతరం భవిష్యత్తు నాశనం కాకుం డా ఉద్యమించాల్సిన సమయం వచ్చిందని ఆయన పిలుపునిచ్చారు. సింహ గర్జనకు ప్రతిపల్లె నుంచి ఇంటికి ఒకరు చొప్పున పాల్గొని సింహ గర్జనను విజ యవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీవీ.రావు మాల మహానాడు నాయకులు గోవురాజు, తైలం శ్రీనివాస్, బిజ్జా వెంకటేష్, బ్యాగారి సుధాకర్, కోట్ల కొండల్, బోడ చేన్నకేశవులు, మూలే రామకృష్ణ, మూలే లాలు, మూలే వెంకటేష్ పాల్గొన్నారు.

నేడు కార్తీక కోటి దీపోత్సవం



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల పరిధిలోని పాలెంలో గల శ్రీ అలర్మేల్ మంగ సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలోని శివాలయం ముందు ఈనెల 25న కార్తీక మాసం ఆఖరి సోమవారం ఉదయం 9గంటలకు సామూహిక రుద్రాభిషేకాలు ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాణాధికారి సిహెచ్.రంగారావు తెలిపారు. స్వామి వారికి ఉదయం 7గంటలకు పంచామృత, సుగంధద్రవ్యాలతో ప్రత్యేకంగా అభిషేకం, అనంతరం 9గంటల నుండి భక్తులకు దర్శనాలు అర్చనలు ఉంటాయన్నారు. సాయంత్రం 6గంటలకు కోటి వత్తులతో కార్తిక కోటిదీపోత్సవం సామూహికంగా భక్తులతో దీపారాధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు దీపారాధనకు వత్తులు, నూనె,ఆలయం నుండి ఏర్పాటు చేశారు. కట్ట రవికుమార్‌చే కోటి దీపోత్సవ విశిష్టత ప్రవచనం ఉందన్నారు. ఇటీవల పాలెం గ్రామానికి చెందిన పరుచూరి సుబ్రమణ్యం, సుమిత్ర దేవాలయానికి ఫ్రిడ్జ్ అందజేశారు. పాలెంకు చెందిన అన్నం కృష్ణయ్య, చంద్రకళ, జడ్చర్ల గ్రామవాసులు నీళ్ల బావిలోకి విద్యుత్ మోటార్‌ను అందజేశారని, వారి కుటుంబానికి వెంకన్నస్వామి అమ్మవార్ల అనుగ్రహం ఎల్లవేళలా సిద్ధిచాలని, ఆయురు ఆరోగ్యాలతో ఉండాలని వేద బ్రాహ్మణులు ఆశీర్వదించారు. భక్తులకు విడిది కొరకు 12 గదులు అందుబాటులో ఉన్నాయని, ప్రతి శనివారం భక్తులకు బాలాజీ అన్న ప్రసాద వసతి కలదన్నారు. కళ్యాణం, జన్మదిన, షష్టిపూర్తి, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేసుకొనుటకు హాల్, వంటగది, నీటివసతి, విద్యుత్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈప్రాంత భక్తులు కార్తీక మాసంలో అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని అనుగ్రహం పొందాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జోగులాంబ గద్వాల
సోమవారం | నవంబర్ 25. 2024 | www.navatelangana.com

జిల్లా కురువ సంఘం ఉపాధ్యక్షులుగా కురువ పల్లయ్య



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా కురువ సంఘం ఉపాధ్యక్షులుగా అయిజ మండలం సంకాపురం గ్రామా నికి చెందిన కురువ పల్లయ్య ఎన్నిక య్యారు. కురువల ఐక్యతకు హక్కుల కోసం కృషి చేస్తానని పల్లయ్య నవ తెలంగాణతో మాటా డారు. కురువల హక్కుల సాధనకు నిరంతరం పోరాటం చేస్తూ, అందరి తోడ్పాడు తోనే కురువల అభ్యున్నతి సాధిస్తామన్నారు. జిల్లా కురువ సంఘం ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్న ందుకు జిల్లా కురువ కుల బాంధువులకు కృతజ్ఞతలు తెలిపారు.

అంబా భవాని ఆలయానికి రూ.లక్ష 21రూపాయి విరాళం



నవతెలంగాణ గట్టు

మండల కేంద్రంలోని శ్రీ మాతా అంబా భవాని దేవాలయం నందు ఆల యానికి విరాళం దాత ఆంధ్రప్రదేశ్ కర్నూలు చెందిన దాత కాటేయ్య కుమార్ కీర్తిశేషులు చంద్రప్ప లక్ష రూపాయల ఇరవై ఒక్క రూపాయి ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం వారికి శాలువాతో ఆలయ కమిటీ వారు సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కె.పి అంబుస ఎస్పీ, ఈరన్న లక్ష్మణ్, చంద్రమోహన్ ,లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న వనపర్తి ఎమ్మెల్యే

- రోడ్డు ప్రమాదానికి గురైన బాధితుడు
- చూసి చలించి పోయిన ఎమ్మెల్యే
- మెరుగైన చికిత్సను డాక్టర్ల అందించాలి



నవ తెలంగాణ వనపర్తి రూరల్

కర్నూలు జిల్లా పర్ల గ్రామానికి చెందిన సుంకన్న కొత్తకోటలో నివాసం ఉంటూ రంగుల వ్యాపారం చేసేవాడని వ్యాపారం నిమిత్తం ఆదివారం గోపాల్పేట మండలానికి వెళ్లి వస్తున్న క్రమంలో అదుపుతప్పి క్రింద పడటంతో తన కుడికాలు తీవ్ర గాయమై రక్తస్రావంలో ఉన్నాడు ఆయనను చూసి చలించిపోయిన వనపర్తి ఎమ్మెల్యే తోడి మేఘారెడ్డి తన వాహన శ్రేణిని ఆపి జిల్లా ఆసుపత్రికి సమాచారం అందజేసి అతనిని ఆస్పత్రికి తరలించి డాక్టర్లకు మెరుగైన చికిత్స అందించాలని ఫోన్ ద్వారా మాట్లాడారు.

బోలేరో వాహన బియ్యం స్వాధీనం

- అధికారుల సూచనతో కేసు నమోదు..



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో బియ్యం లోడుతో ఉన్న బొలెరో వాహనాన్ని స్థానిక పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.ఆదివారం నాడు ఆయన తెలిపిన వివరాల ప్రకారం...శనివారం రాత్రి సమయంలో స్థానిక పోలీసులు బియ్యం వాహనాన్ని గుర్తించి ఆరా తీయగా వెంకటేష్ తండ్రి చిన్న నరసన్న వాహనం అక్రమంగా బియ్యం లోడుతో ఉన్నట్లు తెలిపారు.వాహనాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించగా ఆదివారం నాడు సివిల్ సప్లై డిటి వేణు అక్కడికి వచ్చి పరిశీలించారన్నారు.పంచనామా అనంతరం రేషన్ బియ్యం అని నిర్ధారించాక కేసును నమోదు చేసినట్లు ఎస్సై శేఖర్ రెడ్డి సూచించారు.

ప్రతి ఒక్క కార్యకర్త కలిసికట్టుగా పనిచేయాలని

- బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం
- గ్రామ అధ్యక్షులు డ్యాగ శ్రీశైలం

నవతెలంగాణ-కోడేరు

ప్రతి ఒక్క కార్యకర్త కలిసికట్టుగా పనిచేయాలని గ్రామ అధ్యక్షులు డ్యాగ శ్రీశైలం నాయకులకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ కోడేరు గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశం గ్రామ అధ్యక్షులు డ్యాగ శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా యాప చెట్టు లాలు నిర్వహి ంచారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు దురెడ్డి రఘు వర్ధన్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు సూర్య రాజశేఖర్ గౌడ్ పాల్గొని కార్యకర్తలకు పార్టీదిశా నిర్దేశం చేశారు.అదేవిధంగా జరగబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.



ఆలయం దర్శించుకున్న సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి

నవ తెలంగాణ-అలంపూర్



జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను ఆదివారం సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి, లోక్ పాల్ ఇండియా రిటైర్డ్ చైర్మన్, ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎంక్వైరీ కమీషన్ చైర్మెన్ పినాకి చంద్ర ఘోస్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఆలయ అర్చకులు పూర్వ కుంభ స్వాగతం పలికి జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంట అలంపూర్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి మిథున్ తేజ తదితరులు ఉన్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో ఆలయాలకు కార్తీక పూజలు నిర్వహించేందుకుగాను ఆయా ప్రాంతాల నుండి యాత్రికులు ఆలయాలను అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.

కుటుంబ సర్వేలో పొరపాట్లకు తావివ్వొద్దు

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క





నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జార్ఖండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సర్వే డేటా ఎంట్రీలో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తేయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్ధకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు వెళ్లిన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్ధరీకరించుకోవాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, ఈ పాఠశాలలో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టికి సాధించిందని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్‌పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ్ రావు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఐజ మున్సిపాలిటీలో మౌలిక వసతులు కల్పించండి

- అఖిలపక్ష కమిటీ డిమాండ్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఐజ ప్రభుత్వ హాస్పటల్ , కొత్త బస్టాండ్ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించాలని అఖిలపక్ష కమిటీ డిమాండ్ చేసింది. జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం జరిగిన అఖిలపక్ష కమిటీ సాధారణ సమావేశంలో కొత్త బస్టాండ్ ప్రాంతం, ప్రభుత్వ హాస్పిటల్ నందు కనీస మౌలిక వసతులు లేవని ప్రజలు చాలా దుర్భరంగా గడుపుతున్నారని ఇబ్బందులు పడుతున్నారని కమిటీ చర్చ చేసింది. వాటిని వెంటనే పరిష్కరించని పక్షంలో ప్రజల పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా తీర్మానం చేశారు.ఈ కార్యక్రమాల మీద సోమవారం గద్వాల ఆర్టీసీ ఎండీ కి ,డీఎం, హెచ్ఓ కి వినతి పత్రం ఇవ్వాలని తీర్మానం చేశారు.అలాగే ప్రజలను చైతన్య పరచుట కొరకు ప్రతి వార్డులో రెండు రోజులకు ఒకసారి వార్డు కమిటీలు వేయాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు చాకలి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి దండోరా ఆంజనేయులు , గౌరవ సభ్యులు డాక్టర్ తాహెర్, రంగు మద్దిలేటి, జగపతి రెడ్డి, ఉప్పల మధు సూదన్ గౌడ్, జయన్న, టిఆర్ఎస్ నాయకుడు అంజి బాబు, మద్దిలేటి టీచర్ తిమ్మప్ప ,అశ్వ మారెప్ప, బిల్డర్ అప్పారావు , రామ్ కుమార్, ఉత్తనూర్ రాఘవేంద్ర రెడ్డి , విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చలి గుప్పెట్లో జోగులాంబ గద్వాల గజగజ..!!



నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

జిల్లాలో గత కొన్ని రోజులుగా చలి తీవ్రత బాగా పెరిగింది. రోజంతా చలి గాలులు వీస్తున్నాయి. ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. జిల్లాలోనే అత్యల్పంగా పలు ప్రాంతాలలో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్ కు పడిపోయాయి.జోగులంబ గద్వాల జిల్లా ఉండవె ల్లి, మానవపాడు మండలాలలో కనిష్ఠంగా 13 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఇతర మండలాల్లో కూడా చలి తీవ్రత అధికంగా ఉంది. ప్రజలు చలిపులి పంజా దెబ్బకు గజగజలాడుతున్నారు.మొత్తం మీద జిల్లా వ్యాప్తంగా చలి తీవ్రత అధికంగా ఉంది. దీంతో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. జ్వరం, జలుబు, దగ్గుతో బాధపడుతున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. వాతావరణ శాఖ సమాచారం మేరకు మరో నాలుగు రోజుల పాటు జిల్లాలో చలి తీవ్రత ఎక్కువగా ఉండటమే కాకుండా ఉష్ణోగ్రతలు మరింత పతనమయ్యే అవకాశాలున్నాయి.ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు చలి తీవ్రతకు ఇబ్బంది పడుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు రాకపోవడమే మంచిదని అస్తమ వ్యాధిగ్రస్తులు బయట తిరగకపోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

ప్రభుత్వ పథకాల పై ప్రజలను ఆకట్టుకుంటున్న కళాయాత్ర





నవతెలంగాణ - మల్దకల్

మండలం లోని ఆయా గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వంలో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ఆరు పథకాలు అమలుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజా విజయోత్సవాల గురించి ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ ఆదేశాలతో డీపీఆర్ఓ అరిఫ్ యుద్దీన్ సారథ్యంలో మల్దకల్ మండలం తహసీల్దార్ జుబేర్ మోహిన్ ఉద్దీన్ అధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా సాంస్కృతిక సారథి అధ్యక్షులు రాహుల్ కళ బృందంచే ఆదివారం మల్దకల్ మండలం,మద్దెల బండా తాండ, ఎల్కూర్ గ్రామాలు పర్యటించారు. తెలంగాణ ప్రభుత్వం గత ఏడాది కాలంలో అమలు చేసిన ఆరు గ్యారంటీ పథకాలు గురించి ఈనెల 19 నుండి డిసెంబర్ 7 వరకు 19 రోజులపాటు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా విజయోత్సవాలను నిర్వహిస్తున్నదన్నారు. ఇందులో ప్రభుత్వం అమలు చేసిన ఆరుగ్యారెంటీలలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరా మహిళా శక్తి, 50000 ఉద్యోగాలు, రుణమాఫీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు తదితర పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్దకల్ మండలం ఎం ఆర్ ఐ మధిలేటి, ఏఆర్ఐ నాగిరెడ్డి జూనియర్ అసిస్టెంట్ శ్రీను,పరుశరామ్ గారు ప్రజలు, అధికారులు, కళాకారులు భూపతి నాయుడు కేశవులు రమాదేవి, రాహుల్ ,హజ్రత్, భూపతి ,కృష్ణ, స్వామి, కవిత తదితరులు పాల్గొన్నారు..

స్పెల్‌బి కాంపిటీషన్‌లో విజేతలకు బహుమతులందజేత



నవతెలంగాణ-కోడేరు

మండల పరిధిలోని తీగలపల్లి ఈశ్వరయ్య గ్లోబల్ విలేజ్ పాఠశాలలో విద్యార్థులకు స్పెల్ బి కాంపిటీషన్ పోటీలు నిర్వహించారు. తీగలపల్లి ఈశ్వరయ్య గ్లోబల్ విలేజ్ పాఠశాల ,గ్లోబల్ అక్షరాబ్యాస్ స్కూల్ కోడేరు మరియు గ్లోబల్ విలేజ్ గుడిపల్లి స్కూల్ విద్యార్థుల మధ్య ఆదివారం స్పెల్ బీ కాంపిటేషన్ పోటీ నిర్వహించారు. ఇందులో ఈశ్వరయ్య గ్లోబల్ విలేజ్ స్కూల్ తీగలపల్లి మరియు గ్లోబల్ అక్షరాబ్యాస్ కోడేరు స్కూల్ విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారు. గ్లోబల్ చైర్మన్ కె. శ్రీనివాసులు, ప్రిన్సిపల్ కర్ణాకర్ మాట్లాడుతూ విద్యార్థుల మధ్య పోటీ తత్వం మరియు చదువుపై ఆసక్తి పెరగాలని అన్నారు. ఈ కాంపిటేషన్ నిర్వహించిన అనంతరం విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ మరియు షీల్డ్ లు అందజేశారు.

అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నతస్థాయికి ఎదగాలి

నవతెలంగాణ- బిజినేపల్లి

మాదిగ యువత అవకాశాలను అందిపుచ్చుకొని విద్యా, ఉద్యోగాల్లో ఉన్నతస్థాయికి ఎదగాలని మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఎంఈఎఫ్) వర్కింగ్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కృష్ణ కోరారు. ఆదివారం జిల్లా మాదిగ ఎంప్లాయిస్ ఫెరడేషన్ ఆధ్వర్యంలో గురుకుల జూనియర్ లెక్చరర్ ఉద్యోగం సాదించిన విష్ణు, స్కూల్ అసిస్టెంట్గా ఎంపికైన పాలెం గ్రామానికి చెందిన బోనాసి చక్రపాణిలను శాల వాలు కప్పి ఘనంగా సన్మానించి మాట్లాడారు. ఉన్నత విద్య అభ్యసించడంలో ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలను దక్కించు కోవడంలో ఎంతో వెనకబాటుకు గురైన మాదిగలు అంబేడ్కర్ రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు కల్పించడం వల్ల అవకాశాలు వస్తున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. కష్టపడి ఉన్నత విద్య అభ్యసించి చదివి ఉద్యోగాలు సాదించిన వీరిని ఆదర్శంగా తీసుకొని మరికొంత మంది అట్టడుగులో ఉన్న మాదిగ యువత ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, సామాజికంగా ఉన్నత శిఖరాలకు అదిరోహించాలని అన్నారు. పాలెంలోని ఎస్వీ ప్రభుత్వ ఓరియంటల్ కళాశాలలో చదివిన మంగనూర్ గ్రామానికి చెందిన విష్ణు, పాలెం గ్రామానికి చెందిన చక్రపాణిలు చదివినట్లు తెలిపారు. సన్మానించిన వారిలో ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకుడు దేవరపాగ ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి గాలి యాదయ్య, జిల్లా అధ్యక్షుడు న దర్శన్, నాయకులు వంకేశ్వరం నిరంజన్, డాక్టర్ రమేష్ చంద్ర, డాక్టర్ దశరథం, లక్ష్మయ్య, బాలస్వామి. కురుమయ్య పరుశురాం, బాల లక్ష్మయ్య, కురుమూర్తి, ప్రసాద్, లక్ష్మణ్, లక్ష్మి ప్రసాద్, సుబాషిని, నాగమణి, లలిత ఉన్నారు.



సంబరాలు కాదు హామీలను అమలు చేయాలి

- ఉమ్మడి మహబూబ్ నగర్ జిలా సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ కార్యదర్శి ఆంజనేయులు గౌడ్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిలా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యదర్శి ఆంజనేయులు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం శృతి వనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు ప్రజా వ్యతిరేకమైన విధానాలు కొనసాగిస్తున్నందున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వర్గాల ప్రజలు అనేక పోరాటాలు చేసిన ఫలితంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అధికారాన్ని చేపట్టాడన్నారు. ఎన్నికలకు ముందు అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలతోపాటు ఏడవ గ్యారంటీగా ప్రజల ప్రజాస్వామిక హక్కులను పరిరక్షిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి నేడు రాష్ట్రంలో హక్కులను హరించి వేస్తున్నారన్నారు. ఎన్నికల వాగ్దానాల అమలులో భాగంగా రైతాంగానికి బ్యాంకులలో ఉన్న పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పి ఇప్పటివరకు మాఫీ చేయలేకపో యారన్నారు. రైతు భరోసా పథకాన్ని అటక ఎక్కించారన్నారు. రైతాంగాన్ని మాయమాటలతో మోసం చేసిన ప్రభుత్వాలు తమ మనుగడ కొనసాగించడం సాధ్యం కాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు తమ పెన్షన్ పెంచుతారని ఆశతో సంవత్సర కాలంగా ఎదురుచూస్తున్న పెంచకుండా ఏదో చేశామని సంబరాలు జరుపుకుంటు న్నార న్నారు. విజయోత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వి నియోగం చేస్తున్నారన్నారు. కల్యాణ లక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని ఈనాటికీ ఒక్కరికీ అమలు చేయలేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఒక కలగా మిగిలిపోయింది అన్నారు. ఆటో డ్రైవర్లకు నెలకు 1500 ఇస్తామని ఈనాటికి అమలు చేయ లేదన్నారు. పెండింగ్ లో ఉన్న పోడు భూము లన్నింటికీ పట్టాలిస్తామన్నారు కనీసం ఒక్క ఎకరాకు కూడా ఇవ్వలేకపోయా రన్నారు. ధరణి పోర్టల్ ను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతు కూలీలకు రూ.12వేలు భరోసా ఇస్తామని ఎక్కడ అమలు చేయలేకపో యారన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తానని ప్రకటించి కనీసం పట్టించుకునే పరిస్థితిలో ప్రభుత్వం లేదన్నారు. వెంటనే ఆరు గ్యారంటీలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల మేని ఫెస్టోలో పొందుపరిచిన హామీలన్నింటినీ అమలు చేయాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ దశల వారి ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడె మోక్రసీ గద్వాల్ నాయకులు హాలింపాషా, వెంకటేష్, జమ్మిచెడు కార్తీక్ మధు పాల్గొన్నారు.

శివుని, పాండురంగనాయక దేవాలయంలో ప్రత్యేక పూజలు

వెల్దండ : వెల్దండ మండల కేంద్ర పరిధిలోని శివుని గుట్టలో ఆదివారం మసిగుండ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శివుని గుట్టలోని శివాల యంలో,పాండురంగనాయక స్వామి దేవా లయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వెంకటేష్ దంపతులు అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేయడంతో పాటు,భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పూజలో వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి , సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఎలాంటి తప్పు లేకుండా డేటా ఎంట్రీ చేయండి

- ఎంపీడీవో ధనుంజయ గౌడ్



నవతెలంగాణ-ఊట్కూర్

ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా డేటా ఎంట్రీ చేయాలని తహసిల్దార్ చింతా రవి ఎంపీడీఓ ధనుంజయ గౌడ్ అన్నారు. మండలంలో ఇటీవల జరిగిన కులగణన సర్వే 99శాతం పూర్తి అయిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో తహసిల్దార్ కార్యాలయంలో జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన డేటా ఎంట్రీ జరుగుతున్న పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాగ్రత్తగా తప్పు లేకుండా జాగ్రత్తగా పరిశీలించి డేటా ఎంట్రీ చేయాలని ఆపరేటర్లకు వారు సూచించారు. మూడు సెంటర్లలో 21మంది ఆపరేటర్లకు డేటా ఎంట్రీ చేపడుతున్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్



నవతెలంగాణ-ఊట్కూర్

స్పెషల్ సమ్మరీ క్యాంపియన్ డేస్‌లో భాగంగా మండల పరిధిలోని కొల్లూర్ సమస్త పూర్ గ్రామాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను తహసిల్దార్ చింతా రవి పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్ఓల దగ్గర వచ్చిన ఫారంలను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓటర్ లిస్టు పరిశీలించి ఫోటో బ్లాక్‌గా ఉన్న ఓటర్లను గమనించి కొత్త ఫోటోలు పెట్టి ఫామ్-8 కింద దరఖాస్తులను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రారంభం



నవతెలంగాణ-క్రిష్ణా

మండలంలో ఈ నెల 6 నుండి 19 వరకు చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం నుంచి డాటా ఎంట్రీ పనులు చేపట్టినట్లు ఎంపీడీవో జానయ్య, ఎంపీవో విజయలక్ష్మి తెలిపారు. మండలంలోని 7321 కుటుంబాలను సర్వే చేయగా వాటి వివరాలను మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో 13 కంప్యూటర్లు, 15మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లు, సహాయంతో డాటా ఎంట్రీ చేపడుతున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 30 వరకు పూర్తి స్థాయిలో డాటా ఎంట్రీ చేపట్టి నివేదికలు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అందజేయనున్నట్లు ఎంపీడీవో, ఎంపీవోలు తెలిపారు. మండలంలో వందశాతం సర్వే పూర్తయిందని వారు తెలిపారు.

మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ రెండో (యూనిట్) శిక్షణను ప్రారంభం



నవతెలంగాణ-నారాయణపేట

జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ రెండో (యూనిట్) శిక్షణను లయన్ రవికుమార్ గౌడ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నారాయణపేట పట్టణ చుట్టూ పక్కన ప్రాంతాల వారికి ఎన్నో ఏళ్లుగా శ్రీ కృష్ణ గోకులం స్కూల్ మొదటి యూనిట్ కరాటేలో శిక్షణ అందిస్తూ సుపరిచితులైన మాస్టర్ మడివాల్ అశోక్‌ను అభినందిస్తూ, కరాటేలో ఆసక్తి గల విద్యార్థినీ, విద్యార్థులు ఆదివారం నుంచి ఎస్ఆర్ గార్డెన్‌లో రెండో యూనిట్‌లో, మాస్టర్ అనురాధ, మాస్టర్ మహేశ్వరిల ఆధ్వర్యంలో శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నానని, నేటి ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరు విధిగా కరాటే తప్పనిసరిగా నేర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో కరాటే విద్యార్థులు, పేరెంట్స్ బాలరాజు, అశోక్, ఆనంద్, స్రవంతి, మహేశ్వరి, ఎం.అమూల్య తదితరులు పాల్గొన్నారు.

హుతాత్మతా దివాస్ - రక్తదానా శిబిరం



నవతెలంగాణ-మరికల్

మరికల్ మండల ఆదివారం విశ్వహిందు పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ అధ్యక్షులు రాంప్రకాష్ గుప్తా మాట్లాడుతూ ఇంతమంది ప్రాణాలు కాపాడి దాన్ని గుర్తు చేశారు. యువకులు రక్తదాన శిబిరానికి యువకులు ముందుకు రావాలన్నారు. ఎంతోమంది ప్రాణాలు కాపాడిన వారము అవుతామని గుర్తు చేశారు. రామ మందిరం కోసం స్వయం సేవకులు తమ ప్రాణాలను సైతం అర్పించిన వారందరికీ స్మరించుకుంటూ వారికి ఇవాళ నేర్పించారు. రక్తదాన శిబిరం దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ అధ్యక్షులు రాంప్రకాష్ గుప్తా అన్నారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, మండల పరిధిలోని గ్రామ యువకులు పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ కార్యవర్గ సభ్యులు, అనిల్ కుమార్ రెడ్డి, కుమ్మరి రాజు, దేవేందర్ గౌడ్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

శిశు మందిర్‌లో భగవద్గీత కంఠస్థ పోటీలు



నవతెలంగాణ-నారాయణపేట

జిల్లా కేంద్రంలోని శిశు మందిర్‌లో రాబోయే గీతా జయంతిని పురస్కరించుకొని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం మండల స్థాయి భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలను నిర్వహించారు. వివిధ స్థాయిలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులను ఎంపిక చేసి డిసెంబర్ 1న పాలమూరులో జరిగే జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో విహెచ్పి అధ్యక్షులు నర్సింలు, కార్యదర్శి ప్రవీణ్, శివకుమార్, కృష్ణారెడ్డి, మాతాజీ లక్ష్మీ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
నారాయణపేట
సోమవారం | నవంబర్ 25, 2024 | www.navatelangana.com

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



నవతెలంగాణ-మక్తల్

కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వరస్వామిని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి తన కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఉదయం దర్శించుకున్నారు. సతీమణి వాకిటి లలిత జన్మదినం పురస్కరించుకొని తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని.. ఆయన ఆశీస్సులు తీసుకున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. మక్తల్ నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని.. నియోజకవర్గ వాసులపై స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని.. రైతన్నలకు పంటలు సుభిక్షం గాపండి, లాభాలు కురిసి నియోజవర్గం అభివృద్ధి పథంలో నడవాలని కోరుకున్నట్లు తెలిపారు. కుమారులు వాకిటి అచ్యుత్ రామ్, వాకిటి అమిత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో 'యువత'

- ఒక్కో గ్రామంలో నాలుగు నుంచి ఆరు బెల్టు షాపులు
- ఎమ్మార్పీ ధరల కన్నా అధికంగా అమ్మకాలు
- పట్టించుకోలేని సంబంధిత అధికారులు





నవతెలంగాణ-ఊట్కూర్

దేశ భవిష్యత్తును కాపాడాల్సిన యువత నేడు మద్యం మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నరని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మరో పక్క ఒక్కో గ్రామంలో నాలుగు నుంచి దాదాపు ఆరు బెల్ట్ షాపుల వరకు కొనసాగుతున్నాయి. ఉదయం అయితే చాలు బెల్ట్ షాప్‌లో ముందు మద్యం ప్రియులు మద్యం సేవిస్తూ దర్శనమిస్తున్నారు. వీటిని బట్టి చూస్తే మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయని చెప్పక తప్పదంలేదని మండల ప్రజలు పేర్కొంటున్నారు. వీటి గురించి ఎవరు పట్టించుకోకపోవడంతో ఉదయం నుంచి రాత్రి వరకు మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. కొందరైతే మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడే సంఘటనలు మండలంలో లేకపోలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. హోటళ్లలో కిరాణం డబ్బాలలో మరోపక్క ఏకంగా రూమ్‌లో ఏర్పడి చేసి మద్యం అమ్మకాలు సిట్టింగ్ కొనసాగుతున్నాయి. కొన్ని గ్రామాలలో పేరుకే హోటల్ కిరాణం డబ్బాలు దొరికేది మాత్రం మద్యం అనే విధంగా కొనసాగుతున్నాయి. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపు వెలవటంతో అంతరాయం ఏమిటో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది దర్జాగా మద్యంను అమ్మకాలు కొనసాగిస్తున్నారు. ఎవరు వచ్చినా తమకు ఎవరు ఏమి చేయరని భావలతో మద్యం అమ్మేవారిలో ధోరణి వ్యక్తమవుతుంది. మద్యం తాగడంతో చిన్నపాటి గొడవలు కూడా చోటు చేసుకుని అవకాశం లేకపోలేదని ప్రజలు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో వెలిసిన బెల్ట్ షాపుల కారణంగా మద్యం ఏరులైపారుతుందని, పచ్చని సంసారంలో మద్యం చిచ్చుపెట్టే అవకాశం లేకపోలేదని అభిప్రాయం అవుతుంది. పొద్దంతా కష్టపడి పనిచేసే సంపాదించిన డబ్బు మద్యం తాగడానికి ఖర్చు చేయటం జరుగుతుందని మద్యం ప్రియుల కుటుంబ సభ్యులలో వ్యక్తం అవుతుంది.

అధిక ధరలకు మద్యం విక్రయాలు..

బెల్టు షాపుల నిర్వాహకుల ఆగడాలకు అడ్డు అదపు లేకుండా పోయిందని, దీనితో మద్యం వ్యాపారం కాసుల పంట పండిస్తుంది. ఒక్కో బాటిల్‌పై ఎమ్మార్పీ ధర కంటే రూ.10 నుంచి 20 రూపాయల ఎక్కువ ధరలకు విక్రయాలు జరుగుతున్నాయి. దీంతో మందు ప్రియుల జేబులు చిల్లైపోతున్నాయి. బెల్ట్ షాపుల నిర్వాహకులు వేళలో సొమ్ము చేసుకుంటున్నారు. ఇదేమిటి ఎమ్మార్పీ ధరకు ఎక్కువ తీసుకుంటున్నారని మద్యం ప్రియులు బెల్ట్ షాప్ నిర్వహకులను ప్రశ్నిస్తే మాకు సరఫరా చేసేవారు, అధిక ధరలకు సరఫరా చేయటంతో అమ్ముతున్నామని అంటున్నారని విమర్శలు ఉన్నాయి. మండల కేంద్రంలో మాత్రమే మద్యం అమ్మకాలు జరిపేందుకు అనుమతులు ఉన్నాయి. కానీ దీనికి భిన్నంగా మండలంలోని గ్రామంలో అక్రమంగా బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయి. దీన్నిబట్టి చూస్తే మండలంలోని గ్రామాలలో మద్యం వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగుతున్నాయి. గ్రామాలలో అధిక ధరలకు మద్యం అమ్మకాలు కొనసాగిన ఎవరు పట్టించుకోని వారి కరువయ్యారని మందు ప్రియులు వాపోతున్నారు.

కొంత ఊరట వచ్చిన ఫలితం శూన్యం..

రాష్ట్రంలో అధికారంలో వచ్చిన వెంటనే ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న బెల్టుషాపుల మూసివేతకు చర్యలు తీసుకుంటామని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. దీంతో మద్యం ప్రియుల కుటుంబాలకు కొంత ఊరట అని ఇచ్చింది. బెల్ట్ షాప్‌లో మూతివేతతో మద్యం ప్రియుల కుటుంబాల్లో కొంత ఆర్థిక భారం తప్పటమే జరుగుతుందని ఆనందంలో ఉన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మండలంలో అమలు కాకపోవడంతో మద్యం ప్రియులు కుటుంబాలు ఆందోళనకు గురవుతున్నారు.

సంబంధిత అధికారులకు కనిపించదా..?

గ్రామాలలో అక్రమంగా మద్యం వ్యాపారం కొనసాగుతున్న అధికారులకు ఇది కనిపించదా అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బెల్ట్ షాపులకు వ్యాపారంగా మార్చుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. సంబంధిత శాఖ అధికారులు పోలీసు స్పందించి గ్రామాలలో అక్రమంగా మద్యం వ్యాపారం నిర్వహిస్తున్న వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకొని మరోసారి అక్రమంగా మద్యం వ్యాపారం అక్రమంగా సిట్టింగ్ కొనసాగించకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు.

26న బైక్ ర్యాలీని విజయవంతం చేయండి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం





నవతెలంగాణ-నారాయణపేట

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ ఈ నెల 26న జిల్లా కేంద్రంలో జరుగు బైక్ ర్యాలీ, సభను జయప్రదం చేయాలని కోరుతూ నారాయణపేట మండల పరిధిలోని కోటకొండ గ్రామంలో ఆదివారం కరపత్రాలను విడుదల చేసి, ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రైతు కూలీలను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నాయకత్వంలోని ఇండియా కూటమి రైతులకు కనీసం మద్దతు ధరల చట్టం చెయ్యడం లేదని విమర్శించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ తీసుకొచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు పెంచి, రోజు కూలీ రూ.600లు ఇవ్వాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరుతూ దేశ వ్యాప్తంగా జరుగుతున్న మహా ఉద్యమంలో రైతులు కూలీలు కార్మికులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక, రైతు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగు నిరసన కార్యక్రమాల్లో నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 26న జరుగే నిరసనలో అధికసంఖ్యలో హాజరై విజయ వంతం చేయలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల నాయకులు, భీమేష్, సీత సుదర్శన్, దస్తప్ప, భాను తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐపీకేఎస్),అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐపీకేఎంఎస్), ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయూసీఐ)ల (ఎస్‌కేఎం) ఆధ్వర్యంలో ఈ నెల 26న జరిగే సైకిల్ మోటార్ ర్యాలీని జయప్రదం చేయాలని కొల్లంపల్లి, అయ్యారుపల్లి, అంత్వార్, బోయిన్పల్లి, బోయిన్పల్లి తాండ, లక్ష్మీపూర్, చిన్న జట్రం గ్రామాలలో ఆదివారం కరపత్రాలు విడుదల చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.యాదగిరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు పండించిన పంటలన్నిటికి మద్దతు గల గ్యారెంటీ చట్టం చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్రాములు, టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షుడు బోయిన్‌పల్లి రాము, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం మండల కార్యదర్శి బాలకృష్ణ రైతులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జి.వెంకట్ రామ్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ ఈ నెల 26 నారాయణపేట జిల్లా కేంద్రంలో జరుగు బైక్ ర్యాలీ సభలను జయప్రదం చేయాలని కోరుతూ మండలం నిల్ గుర్తి గ్రామంలో కరపత్రాలను విడుదల చేసి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా రైతు కూలీలను ఉద్దేశించి ఆయన జిల్లా మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నాయకత్వంలోని ఇండియా కూటమి రైతులకు కనీసం మద్దతు ధరల చట్టం చేయాలని, కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు పెంచి రోజు కూలి ఆరు వందలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కోరుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న మహా ఉద్యమంలో రైతులు కూలీలు కార్మికులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక, రైతు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగు నిరసన కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు శంకర్, ఎం.ఆంజనేయులు, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

మాగనూరు : మండల కేంద్రంలో కరపత్రం విడుదల చేసిన సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ జనేయులు కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించండి. ఈ నెల 26న జిల్లా కేంద్రంలో జరుగు నిరసనల్లో పాల్గొనండి పుంజనూర్ ఆంజనేయులు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ ఈ నెల 26 నారాయణపేట జిల్లా కేంద్రంలో జరుగు బైక్ ర్యాలీ సభలను జయప్రదం చేయాలని కోరుతూ మాగనూరు మండల కేంద్రంలో కరపత్రాలను విడుదల చేసి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు కూలీలను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూరు ఆంజనేయులు మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నాయకత్వంలోని ఇండియా కూటమి రైతులకు కనీసం మద్దతు ధరల చట్టం చేయాలని, కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు పెంచి రోజు కూలీ రూ.600లు ఇవ్వాలని, రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా పంట రుణాలను మాఫీ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ రక్షణ రైల్వే ఆరోగ్యం విద్య విద్యుత్తును ప్రైవేటీకరించవద్దు గృహాలకు ఉచిత విద్యుత్తు 300 యూనిట్ల వరకు ఇవ్వాలి ,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, భూ సేకరణ చట్టం 2013ను అమలు చేయాలని, కోరుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న మహా ఉద్యమంలో రైతులు కూలీలు కార్మికులు బాగ స్వాములు కావాలని పిలుపునివ్వడం జరిగింది. సంయుక్త కిసాన్ మోర్చా,కార్మిక,రైతు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగు నిరసన కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు జి.మధుసూదన్ రెడ్డి, డీవైఎఫ్ఐ నాయకులు బాలు, సీఐటీయూ నాయకులు బ్యాగరి నరసింహ, భాస్కర్, రాఘవేంద్ర, బ్యాగరి మహేష్, బ్యాగరి మధు, హనుమంతు, సగరం శంకర్, సాకేత్, వాకిటి శ్రీకాంత్, వాకిటి రవి, తదితరులు పాల్గొన్నారు.





కరపత్రాలు పంచుతూ ప్రచారం

నవతెలంగాణ-ఊట్కూర్

మండల పరిధిలోని సమిస్తపూర్, కొల్లూర్ గ్రామంలో అఖిల భారతీయ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కరపత్రం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కనకరాయుడు, మండలం నాయకులు లింగప్ప, హనుమంతు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు జీవన భృతి ఇస్తానని వాగ్దానం చేసి 11 నెలలు గడుస్తున్నా నేటికీ అమలు కావడం లేదని ఆరోపించారు. అదేవిధంగా ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తానని చెప్పి నెలలవుతున్న పూర్తి స్థాయిలో అమలు కావటం లేదని రుణమాఫీ రెండు లక్షల పైన ఉన్నవారికి కూడా ఇంతవరకు రుణమాఫీ కాలేదని ఆరోపించారు. రైతు భరోసా కూడా ఇంతవరకు రాలేదని పేర్కొన్నారు. ఈ నెల 28 మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమం అలాగే ఈనెల 30న జిల్లా కేంద్రాల ధర్నా కార్యక్రమాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు హనుమంతు, విజయ్, మాల మల్లేష్, నరసింహులు, తమ్మప్ప, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



మద్యపానం సేవించి వాహనాలు నడపరాదు

- ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు



నవతెలంగాణ-నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు వాహన దారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు మాట్లాడుతూ వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. మద్యపానం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురై అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. కావున వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానాతో పాటు జైలుకు పంపించడం జరుగుతుందని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ట్రాఫిక్ కానిస్టేబుల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు గోవింద్, వాహనదారులు, తదితరులు పాల్గొన్నారు.

'సకల సమస్యలకు పరిష్కారం మార్క్సిజం'



నవతెలంగాణ-ఊట్కూర్

సమాజంలో అనేక సమస్యలు ఉత్పన్నమై మనుషులు తీవ్రమైన హింసకు గురవుతున్నారు. సమస్యల పరిష్కారానికి మార్క్సిజ సిద్ధాంతమే మార్గమని సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.కృష్ణ అన్నారు. ఆదివారం మండలం పరిధిలోని బిజ్వార్ గ్రామంలో సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లెనిన్ శత వర్ధంతి సందర్భంగా జిల్లా శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులకు సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాములు అధ్యక్షత వహించగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.కృష్ణ ప్రారంభ ఉపన్యాసం చేశారు. భారతదేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారుల కొమ్ముగాస్తుందన్నారు. లక్షల కోట్ల రుణాలు పెట్టుబడిదారులకు మాఫీ చేసి కార్మిక వర్గానికి రైతాంగానికి గిట్టుబాటు ధర గాని, కనీస వేతనాలు గానీ అమలు చేయడం లేదన్నారు. రైతాంగానికి వ్యతిరేకంగా మూడు కార్పొరేట్ వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చి రైతు నడ్డి విరగ్గొట్టే పరిస్థితిని నరేంద్ర మోడీ తీసుకువచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధర కోసం రైతాంగం సంవత్సర కాలం పాటు పోరాటం సమగ్ర గిట్టుబాటు ధర చట్టాన్ని చేయలేదన్నారు. కార్మికులకు ఈ దేశంలో రోజురోజుకు జీవితాలు పడిపోతున్నాయన్నారు. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతుందన్నారు. కార్మికులకు హక్కులు లేవు, రైతాంగానికి హక్కులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ బడా బాబుల జేబులు నింపడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారని ఎద్దేవ చేశారు. సంపద సృష్టికర్తలకు సంపద పంచాలన్నారు. దేశ ఉత్పత్తిలో భాగమైనటువంటి ప్రజలకు కడగండ్ల మిగులుతున్నాయని ఆరోపించారు. దేశ రైతాంగం కార్మిక వర్గం ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ నాయకులు ఏ.సలీం, కాశీనాథ్, ఎస్.కిరణ్, యాదగిరి, బోయిన్‌పల్లి రాము, భగవంతు, ఈశ్వర్, భుట్టో కృష్ణయ్య, వెంకట్, రాములు, బి.నరసింహ, సాయిలు, ఎదురింటి నరసింహ, రవి, మల్లేష్, బాలకృష్ణ పాల్గొన్నారు.

